ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 309

విజయవాడ, మే 15, 1974 బుధవారం

4 పేజీలు
18 పైసలు

శ్రీ నిడదవోలు వెంకట్రామయ్య మెమోరియల్ ఆల్ ఇండియా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్సు
(ఫ్లడ్ లైట్స్ క్రింద) తణుకులో (ఆంధ్రప్రదేశ్)
మే నెల 24, 25, 26 తేదీలలో జరుగును.
15-5-74 లోగా ఎంట్రీస్ చేరాలి.
వివరములకు: కార్యదర్శి, C/o నేషనల్ మెడికల్ స్టోర్సు, తణుకు.

కంచి ధర్మవరం బేనారస్ పెంగుచూరు పట్టుచీరలకు
లక్ష్మీజనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

123136

లోకం తీరు



"ఎతి కొన్నుకు బిడ్డల తెలివితేటలు తగ్గుతాయట పిన్నీ!"

"నిజమే అయివుంటుంది. అంతెందుకు మీ బాబాయి నాలుగవ సంతానం, నేను మొదటి సంతానం!"

రాష్ట్రంలో నేడే ఆర్.టి.సి. ఉద్యోగుల సమ్మె

రైల్వే కార్మికుల ఆందోళనకు సమర్థనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14 — రైల్వే కార్మికుల సమ్మెకు మద్దతుగా రేపు ఒక రోజు లాంఛనంగా సమ్మె చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం యాజమాన్యానికి తెలియజేసింది.

సమ్మె చేయవలసి వస్తుందేమోనని తీవ్ర ఇబ్బందులకు గురౌతారు కాబట్టి తలపెట్టిన సమ్మె విరమించవలసిందిగా యాజమాన్యం ప్రయత్నించిందని సంస్థ జనరల్ సెక్రటరీ శ్రీ అజీత్ సింగ్ ఒక ప్రకటనలో వివరించారు. సిబ్బంది, ప్రయాణికుల ప్రయోజనాల దృష్ట్యా సమ్మెకు తలపెట్టిన రోజు యూనియన్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

జాతీయ తంతి-తపాలా సంఘ సమాఖ్య విజ్ఞప్తి

విజయవాడ, మే 14 — అరెస్టు చేసిన రైల్వే కార్మికులను, వారి నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జాతీయ తంతి—తపాలా సంఘ సమాఖ్య పెషల్ కౌన్సిల్ శ్రీ డి. రాములు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

తమ సంఘ నిర్ణయాల ప్రకారం జాతీయస్థాయిలో సమ్మె చేస్తున్నందుకు రైల్వే సిబ్బందిని అభినందించారు.

రైల్వే సంఘాలతో ముఖాముఖి చర్చలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమ్మె చేస్తున్న రైల్వే కార్మికులకు మద్దతుగా రేపు (15 వ తేదీన) సంతాపదినం పాటించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో రాష్ట్ర తంతి-తపాలా ఉద్యోగులను కోరారు. ప్రధాన కార్యదర్శి, రైల్వే మంత్రి, తంతి-తపాలా శాఖ మంత్రికి టెలిగ్రాములు పంపించారని కూడా ఆయన కోరారు.

ఆంధ్ర బ్యాంకు సిబ్బంది సమ్మె

హైదరాబాద్, మే 14 — రైల్వే కార్మికుల సమ్మెపట్ల సానుభూతి తెలపడానికి 15వ తేదీన ఆంధ్ర బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ పక్షాలు సమ్మె చేయాలని ఆ సంఘం కార్యదర్శి శ్రీ బి. వి. ఎస్. ఎస్. ఆర్. వి. కర్మ ఒక ప్రకటన చేశారు.

శ్రీ నగర్‌లో స్వల్పంగా భూకంపం

న్యూఢిల్లీ, మే 14 — శ్రీనగర్‌లో గత రాత్రి 11.13 గంటలకు స్వల్పంగా భూమి కంపించింది. దీనికి కేంద్రస్థానం హిందూకుష్ ప్రాంతమని దాతాసరణ ఎకోలకు ఒక ప్రకటించింది.

భూకంపం పదిసెకనులున్నది. భూమిలో 200 కి.మీ. లోతున ఈ భూకంపం సంభవించిందని పరిశోధక శాఖ తెలిపింది.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ న్యూఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని ఇందిరా గాంధీ స్వాగతమిచ్చినప్పటి ఫొటో

ఇండియా, బంగ్లాదేశ్ మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, మే 14 — ఇండియా, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు నేటి ఉదయం ఉపఖండం పరిస్థితుల గురించి, అంతర్జాతీయ వ్యవహారాల గురించి చర్చలు కొనసాగించారు.

షేక్ ముజిబుర్ రహమాన్ పర్యటన ముగింపు సందర్భంలో విడుదలచేయాల సంయుక్త ప్రకటన ముసాయిదాను వారు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఉభయ దేశాల మంత్రులు పరిహద్దుల నిర్ణయాన్ని గురించి, కొన్ని లంకలపై హక్కుల గురించి కూడా సంప్రతింపులు జరిపినట్లు తెలియవచ్చింది.

ఆర్థిక సహకార విషయాలను పరిశీలించే బృందం కూడా నేడు తన చర్చలను కొనసాగించింది. సంయుక్త కార్యక్రమాలకు, బంగ్లాదేశ్‌కు ఇండియా బుణసహాయానికి సంబంధించిన ఒప్పందాలకు ఈ బృందం ఖరారు చేయగలదు దిద్దుకున్నట్లు తెలియవచ్చింది.

రాష్ట్రపతి శ్రీ గిరితో షేక్ ముజిబ్ సమావేశం

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు.

షేక్ ముజిబ్‌కు మార్నింగ్‌రూమ్ వద్ద ప్రెసిడెంట్ శ్రీ గిరి స్వాగతం చెప్పారు.

దాదాపు 20 నిమిషాలపేపు జరిగిన సౌహార్దపూర్వకమైన సమావేశంలో వారు ఇష్టాగోష్ఠి జరుపుకున్నారు. తర్వాత బంగ్లాదేశ్ ప్రధాని గౌరవార్థం విందు జరిగింది.

షేక్ ముజిబ్‌చే రాజఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, మే 14 — బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ నేడు రాజఘాట్‌ను, శాంతి వనాన్ని సందర్శించి, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ సమాధులమీద పుష్పగుచ్ఛాలను వుంచారు.

నేటి ఉదయం ఉపఖండ పత్రికల విలేకరుల మంత్రులు, అధికారులు పలువురు సమావేశమై ఆర్థిక, రాజకీయ వ్యవహారాల గురించి చర్చించారు.

వివిధ బృందాలు నేటి సాయంత్రంలోగా తమ నివేదికలను సిద్ధంచేయగలవని సమావేశ వివరాలు సూచించాయి. ఈ నివేదికలను ఆమోదం కోసం ఇద్దరు ప్రధానులముందు పెట్టగలరని భావిస్తున్నారు.

రైల్వే కార్మిక నాయకురాలు పార్వతీకృష్ణన్ అరెస్టు

న్యూఢిల్లీ, మే 14 — రైల్వే కార్మికుల ఆందోళన విరమణకు ఏర్పడిన జాతీయ సమన్వయ సంఘానికి చెందిన కార్యనిర్వాహక సంఘం సభ్యురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ త్రత్యుష్ణలను నేడు ఉత్తర ఢిల్లీలోని సరాయిరోహిల్లావద్ద పోలీసులు అరెస్టు చేశారు.

రైల్వే కార్మికుల పక్షాన ప్రసంగించడానికి వారు అక్కడికి వెళ్ళినట్లు జాతీయ సమన్వయ సంఘం నిర్వాహకులు చెప్పారు.

శ్రీమతి పార్వతీ కృష్ణన్, శ్రీ త్రత్యుష్ణలతోపాటు వెళ్ళిన సెంట్రల్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ వి. డి. జోషిని కూడా అరెస్టు చేశారు.

వీరితో ఇప్పటికి జాతీయ సమన్వయ సంఘంలో ఈ క్రింద పేర్కొన్న అయిదుగు సభ్యులను అరెస్టు చేశారు.

శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్, శ్రీ జి. ఎ. చాబే, శ్రీ హెచ్. ఎస్. చాదుర్, శ్రీ డి. ఎ. వకీల్.

శ్రీమతి కృష్ణన్ అరెస్టయిన వెంటనే అక్కడ వున్న యు. ఎస్. ఐ విలేకరితో మాట్లాడుతూ, పోలీసులు తనపై చేయి వేసి కొట్టినట్లు చెప్పారు.

తనను అరెస్టు చేయడానికి అక్కడ మహిళా పోలీసులు లేరని, అరెస్టు చేసే బస్సులో తనకు అరెస్టు వారంటు కూడా చూపలేదని శ్రీమతి కృష్ణన్ చెప్పారు.

వారితోపాటు మరి 90 మంది రైల్వే సిబ్బందిని కూడా నిర్బంధంలోకి తీసుకొన్నారు.

రాజ్యసభలో తిరిగి ప్రస్తావన

రైల్వే కార్మికుల సమ్మె గురించి నేడు కూడా రాజ్యసభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించారు. ఉద్యోగులను, వారి నాయకులను విచక్షణారహితంగా అరెస్టు చేయడాన్ని గురించి. దేశంలో పరిస్థితి గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని వారు కోరారు.

ఇరాక్ సమావేశం వాయిదా పడడానికి ముందు రైల్వేమంత్రి ఒక ప్రకటన చేయవచ్చునని రాజ్యసభ చైర్మన్ శ్రీ జి. ఎస్. పాఠక్ చెప్పారు.

మంత్రి ప్రకటన తర్వాత వివరణలు కోరడానికి సభ్యులకు అనుమతించగలమని కూడా శ్రీ పాఠక్ తెలియజేశారు.

శ్రీమతి పార్వతీకృష్ణన్, మరి కొంత మంది నాయకులను అరెస్టుచేసినట్లు శ్రీ టూపీస్ గుప్తా చెప్పారు.

సమ్మెచేస్తున్న ఉద్యోగులపై దమన కాండ కొనసాగుతున్నదని శ్రీ రాజ్ నారాయణ్ (ఎస్. ఎస్. పి.) చెప్పారు.

ఢిల్లీలో రైల్వే కాలనీలకు విద్యుత్తు కి నీటి సరఫరాను నిలిపివేశారని ఆయన చెప్పారు.

బీహార్ మంత్రిచే నిరవధిక నిరాహారదీక్ష

పాట్నా, మే 14 — విద్యార్థుల హింసాత్మక చర్యలకు వ్యతిరేకంగా బీహార్ పరిశ్రమల మంత్రి శ్రీ శుంద్రశేఖర్ సింగ్ నిన్న మాంఘీర్‌లో నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయాలన్న విద్యార్థుల కోర్కెకు వ్యతిరేకంగా మున్న మాంఘీర్‌లో జరిగిన ఊరేగింపులో నాయకత్వం వహించిన కాంగ్రెసు నాయకులు, మంత్రులలో శ్రీ శుంద్రశేఖర్ సింగ్ ఒకరు.

ఈ సందర్భంగా మొన్న యువకులకు, కాంగ్రెసు కార్యకర్తలకు జరిగిన ఘర్షణలో పలువురు గాయపడారు. పలితంగా పోలీసులు కాల్పులు జరపవలసి, ఒకరు గాయపడడం, మాంఘీర్‌లో కర్ఫ్యూ విధించడం జరిగింది.

నేడే 'భారత్ బంద్'కు నిర్ణయం

పెక్కు కార్మిక సంఘాల సన్నాహాలు

న్యూఢిల్లీ, మే 14 — దేశం యావత్తూ రేపు సమ్మె జరిగేలా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఎర్పడిందన్నది. వారం రోజులుగా సమ్మెచేస్తున్న రైల్వే ఉద్యోగులకు మద్దతుగా అసాధారణమైన "భారత్ బంద్" జరుగనున్నది.

ఈ బంద్‌కు ఐ. ఎన్. టి. యు. సి. మినహా మిగిలిన అన్ని కేంద్ర కార్మిక సంఘాలు ప్రచారాన్ని నిస్తున్నాయి.

బ్యాంకు ఉద్యోగులు, వందల సంఖ్యలో పారిశ్రామిక, రవాణా కార్మికుల సంఘాలు రేపు బంద్‌లో పాల్గొనాలని నిర్ణయించడంతో దేశంలో వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు స్తంభించిపోగల అవకాశాలున్నాయి.

కేరళలో మే 16వ తేదీన ప్రారంభం కానున్న వార్తాపత్రికల ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మే 13 వ తేదీన పనుల బహిష్కరణ జరిగింది. ఆ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా సాధారణమైన "భారత్ బంద్" జరుగనున్నది.

రైలు ప్రమాదంలో 10 మంది మరణం

బొంబాయి సమీపాన గూడ్సు రైలు ఇంజను పట్టాలు తప్పగా మరి పదిమందికి గాయాలు

న్యూఢిల్లీ, మే 14 — వారం రోజుల క్రితం రైల్వే కార్మికుల సమ్మె ప్రారంభమైనప్పటినుంచి మొదటిసారిగా గత రాత్రి జరిగిన పెద్ద రైలు ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. పదిమంది గాయపడ్డారు.

బొంబాయికి నూరు కిలోమీటర్ల దూరంలో కర్జాత్ వద్ద గత రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఒక గూడ్సు ఇంజనుతో మరొక గూడ్సు రైలు దీనికంటే గూడ్సు రైలుతో తలంపట్టాలు వున్న రెండు తప్పినవి.

15 బోగీలు పట్టాలుతప్పినా, ఇంజన్ పరికరాలు ధ్వంసమైనట్లు అధికారవర్గాలు చెప్పారు.

రైళ్ళ రాకపోకలను ప్రక్క రైలు మార్గం మీదుగా నిర్వహిస్తున్నారు. పశ్చిమ రైల్వేలోని వర్సోవ స్టేషన్ వద్ద పిలిచాక్ స్టేషన్ వద్ద మరొక ఏడోహం ఉన్నట్లు జరిగినట్లు ఆ వర్గాలవారు చెప్పారు. అక్కడి సిగ్నల్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలియనున్నది.

ఇది ఇలావుండగా బొంబాయి నగరంలో మధ్య, పశ్చిమ రైల్వేలలో పాక్షికంగా రైళ్ళను నడిపినట్లుగుతున్నారు.

పశ్చిమ రైల్వే మొదటిసారిగా తరిగేటి నుంచి విరార్ వరకు డీజిల్ ఇంజన్‌తో లాగిన రైలును నేడు నడిపారు.

నేటి సమ్మెలో సుమారు బొంబాయి డివిజన్‌లో 21 రైళ్ళు నడిచాయి.

అహమ్మదాబాద్ — బొంబాయి ప్యాసెంజర్ రైలు నేటి ఉదయం రెండు మిల్కీ టూంలర్లతో వచ్చింది.

బొంబాయి — అహమ్మదాబాద్ ప్యాసెంజర్ మామూలుగానే నేటి ఉదయం వెళ్ళింది.

మధ్యరైల్వేలో పూనాలోని దక్కన్ క్వీన్ ఎక్స్‌ప్రెస్ కొద్దిసేపటికి వచ్చింది.

మహారాష్ట్రలో 2430 మంది అరెస్టు

మహారాష్ట్రలో మొత్తం 2430 మందిని అరెస్టు చేశారు. వీరిలో 685 మంది బొంబాయికి చెందినవారు.

వారు వివిధ రేవు "బంద్" జరపాలని నిర్ణయించి కారణంగా బొంబాయిలోనే పశ్చిమ మధ్య రైల్వేలలో రైళ్ళను నడపకపోవడం వలన బొంబాయిలో రైలు ఉద్యోగులు నేడు చెప్పారు.

మధ్య, పశ్చిమ రైల్వేలలో కొత్త ఉద్యోగుల రిక్రూట్‌మెంటు

రైల్వే కార్మికుల సమ్మె దృష్ట్యా కొత్తవారిని చేర్చుకోవాలనుకుంటున్నట్లు ప్రకటన వెలువడంతో మధ్య, పశ్చిమ రైల్వేలకార్యాలయాలముందు వేలాదిమంది నిరుద్యోగులు గుమిగూడారు.

పశ్చిమరైల్వే దరఖాస్తు ఫారాలను నిలిపివేసి 50 పైచిలుకు కౌంటర్లు చేస్తున్నారు. వారు దాదాపు 5వేల మీటరు పొడవు క్యూలో నిలుచున్నారు.

క్యూలో నిలబడిన ఒక వ్యక్తి యు. ఎన్. ఐ విలేకరితో మాట్లాడుతూ, తాను చేసే పని ఏమి లేకపోవడంవల్ల మొత్తం కొలువంతా ఇక్కడి నిరీక్షణకు నిదర్శనమన్నారు.

హౌరా—బందేల్ మార్గంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం

కలకత్తా, మే 14 — గరత్పాత్ ప్రతిరోధ ఉద్యమం నిమిత్తం తూర్పు రైల్వే (హౌరా-ఖరగపూర్ విభాగం) తూర్పు రైల్వే (హౌరా-బందేల్ విభాగం) ఉద్యోగులు తమ సమ్మెను ఉధృతం చేయడం వలన రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

హౌరా—ఖరగపూర్ సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలను పునరుద్ధరించినట్లు ఆగ్నేయ రైల్వే అధికారి ఒకరు చెప్పారు.

హౌరా 2 ఖరగపూర్ సెక్షన్‌లో నిన్న 96 శాతం రైళ్ళు నడిచినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

జైపూర్ డివిజన్

జైపూర్ డివిజన్‌లో నిన్న మామూలు గూడ్సు రైళ్ళను, 35 శాతం వరకు ఇతర రైళ్ళను నడుపగలిగినట్లు జైపూర్‌లో అధికార ప్రతినిధి చెప్పారు.

జైపూర్ డివిజన్‌లోని 3818 మంది ఉద్యోగులలోను 1410 మంది పనులకు హాజరైనట్లు ఆయన పత్రికలవారికి తెలియజేశారు.

పేద దేశాలలో పిల్లల దైన్యస్థితి

ఐక్యరాజ్యసమితి, మే 14 — ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా ప్రపంచంలోని పేద దేశాలకు చెందిన పిల్లల సహజతరాన్ని దైన్యస్థితి మంచి భవిష్యత్తుకు దిగజారిపోయే ప్రమాదం కలదని ఐక్యరాజ్యసమితి శిశు సంక్షేమ నిధి అధినేత హెచ్చరించారు. ఈ విషయాన్ని ఎదుర్కొనడానికి అవసరమైన విధానాలు రూపొందించవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హెచ్. లాబాసె 20 దేశాలతో కూడిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో చేసిన ప్రసంగిస్తూ, ఆహారోత్పత్తి, ముఖ్యంగా ఎరువుల ధరలు అనూహ్యంగా పెరిగిపోయిన పరిణామం సంభవించే కొద్దీ కొనుగోలు సామర్థ్యం పెరిగిపోయే దారుణ పరిస్థితి ఎర్పడుతున్నదని. దాదాపు రెండు కోట్ల కుటుంబాలలో పిల్లలు తగిన పోషకాహారం లభించక ఆకలితో అలమటించే ప్రమాదం ఎర్పడుతున్నదని పేర్కొన్నారు.

ఇటీవల నీతికి రోజుకు 2 డాలర్లు పిల్లల జనాభా 40 కోట్లమంది 50 కోట్లవరకు వుంటుందని ఆయన తెలియజేశారు.

అమెరికా ప్రతినిధి మైకేల్ పెర్రీ సమితి ఉన్నతాధికారి హెచ్చరికను ప్రతిధ్వనింపజేస్తూ, పెట్రోలు ధరలు పెరగడం వల్ల ఆహారంగా ధరలు ఆర్జించి ధాన్యవంతులుగా మారిన దేశాలవారు సమితి శిశు సంక్షేమ నిధికి అధిక మొత్తాలలో విరాళాలు ఇవ్వాలని కోరారు. పెక్కు మధ్యమాన దేశాలలోని వ్యవసాయదారులు తమ రాబడిలో దాదాపు 80 శాతాన్ని ఆహారంపైన ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తండ్రిగింజలు కొనుక్కొని ప్రకటనలను కుటుంబాలు సగటున 20 శాతం పెరుగుతున్న ధరలు పెరిగిపోతున్నప్పుడు ఏ విధంగా జీవనం కొనసాగించగలవ అ ఆయన ప్రశ్నించారు.

సాధారణ పరిస్థితి ఏర్పడితేనే చర్చలు

రైల్వేమంత్రి స్పష్టీకరణ : రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, మే 14 — పరిస్థితులేమంటూ రైల్వే సమ్మె పరిష్కారానికి సంప్రతింపులు ప్రారంభించడానికి ప్రతిపక్ష సభ్యులు నేడు రాజ్యసభలో రైల్వే మంత్రిపై పత్రిక తీసుకొచ్చారు.

ఈ సందర్భంలో డి.ఎం.కె., కాంగ్రెసు మినహా మిగిలిన ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి రైల్వేలో ముందుగా వాతావరణ ఎర్పడేలా ఎవరుద్ధరించాలని శ్రీ మిశ్రా కాంగ్రెసు సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

త్రిసూత్ర పథకాన్ని పరిగణలోకి తీసుకుంటే సంప్రతింపులను ఏక సూత్ర పద్ధతిలో దిగజార్చరాదని రైల్వే మంత్రి అన్నారు.

రేపు "భారత్ బంద్"కు విజ్ఞప్తి చేసినవారు నిజంగా సంప్రతింపులద్వారా పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారా అని శ్రీ మిశ్రా ప్రశ్నించారు.

సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి అనువైన వాతావరణం సృష్టించాలని ఆయన కోరారు.

దక్షిణ మధ్య రైల్వేలోను, దక్షిణాదిలోను సాధారణ స్థితి

రాజ్యసభలో రైల్వే సమ్మె పరిస్థితిపై మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రకటన.

న్యూఢిల్లీ, మే 14 — అన్ని రైల్వే మండలాలలోను పరిస్థితి అత్యంత సంతృప్తికరంగా వుందని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తూ పేర్కొన్నారు.

రైల్వే సమ్మె కారణంగా ఎదురైన గురించి ఆయన ప్రకటనచేస్తూ దక్షిణమధ్య రైల్వే, దక్షిణ రైల్వేలలో పరిస్థితి దాదాపు సాధారణ స్థాయికి వచ్చిందని అన్నారు.

ఈ రెండు రైల్వేల మధ్య గూడూరు వద్ద గూడ్సు రైళ్ళ మార్పిడి చక్కగా జరుగుతున్నదని రైల్వే మంత్రి అన్నారు.

మద్రాసు నుంచి పెట్రోలియం ఉత్పత్తులు, ఆహార ధాన్యాల రవాణా వేగవంతంగా జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీలకు, విద్యుత్తు కి ఉత్పత్తి కేంద్రాలకు బొగ్గు సప్లయి పరిస్థితి సంతృప్తికరంగా వుందని అన్నారు.

బొంబాయి ప్రాంతం మినహా కేంద్ర పశ్చిమ రైల్వేలలో పరిస్థితి మెరుగుగా వుందని అన్నారు. ఈ రైల్వేలలో పరిస్థితి దాదాపు సాధారణ స్థాయిలో వుందని అన్నారు. బొంబాయి ప్రాంతంలో కూడా గూడ్సు రైళ్ళ రాకపోకలు పెరుగుతున్నవని అన్నారు.

అత్యవసర సరుకులు బొంబాయికి రవాణా అవుతున్నాయి. అది విరళంగా బొంబాయి మంచి ఇతర ప్రాంతాలకు రవాణా కొనసాగుతున్నది.

మిన్న 13000 మంది కొత్తగా సిబ్బందిలో చేరారని, వారిలో వెయ్యిమంది తూర్పు రవాణాకు చెందినవారని అన్నారు.

దీనివలన ఉత్తర బెంగాల్ అస్సాంలకు ఇతర ప్రాంతాలకు ఆహార ధాన్యాల రవాణాకు అవకాశం వచ్చిందని మంత్రి అన్నారు.

తూర్పుమండలం డేవిస్‌కప్

ఫైనల్స్‌లో ఇండియా విజయం

కలకత్తా, మే 14 — తూర్పు మండలం డేవిస్ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 3-2 తేడాతో ఇండియా సునాయాసం సాధించింది.

నేడు ఇరవై సింగిల్స్‌లో శ్రీ విజయ అస్వత్థామన్ 6-1, 5-7, 6-4, 6-4, స్కోరుతో డాడ్ గిల్డన్‌ను ఓడించాడు.

విడాకుల చట్టం : ఇటాలియన్‌ల మద్దతు

రోమ్, మే 14 — సన్నటి మొన్న తీవ్ర స్థాయిలో జరిగిన రిఫరెండంలో ఇటాలియన్‌లు విడాకుల చట్టాన్ని కొనసాగించాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా అధిక సంఖ్యలో ఓటు చేశారు.

పోప్ పిలుపును, ప్రధాన జాతీయ పక్షమైన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ ప్రతిపాదనను ఓటర్లు తిరస్కరించారు.

పెద్ద వాడకం దారులకు విద్యుత్ సప్లైలో ఆంక్షలు

—రాష్ట్ర విద్యుత్ సంస్థ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14 — కొన్ని అనుకోని అవాంతరాల కారణంగా, విద్యుత్ శక్తి వినియోగదారులకు సరఫరాలో కొంత కోత విధించడం అనివార్యమవుతుందని రాష్ట్ర విద్యుత్ సంస్థ చైర్మన్ శ్రీ ఎ. కృష్ణస్వామి నేడు తెలియజేశారు. కొందరు శక్తి వినియోగదారులకు కొంత "కట్" చేయడం, కొందరికి అసలు పూర్తిగా "కట్" చేయడము జరుగుతుంది.

పత్రికలకు విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలిపిన వివరం రోజులుగా, గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా కొలాన్ని క్రమంగా పెంచడం, జంటనగరాలు, ఇతర పెద్ద పెద్దపట్టణాలలో విద్యుత్ సరఫరా కట్ చేసే సమయాన్ని క్రమంగా తగ్గించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

అయితే ఇప్పుడు కొత్తగా దాదాపు దర్శల్ సేవన్‌లో 60 మెగావాట్ల యూనిట్ పని చేయకపోవడం, లిగ్నైట్‌లో 60 మెగావాట్ల విద్యుత్ యూనిట్ మరిస్సా ప్రభుత్వం అత్యవసర ఇన్ స్పెక్షన్‌కు పెట్టడంవల్ల మరిస్సాలోని మన రాష్ట్రానికి లభిస్తున్న సహాయంలో 50 శాతం తగ్గిపోవడం జరిగింది.

ఈ పరిస్థితులన్నిట్లో, వచ్చే నెలరోజులలో వస్తున్న స్థితిని కొనసాగించడం సాధ్యపడదని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అయితే వినియోగదారులకు యిబ్బంది కలగకుండా వుండేందుకు సాధ్యమైనంతవరకు విద్యుత్ కోతను తగ్గించడానికి ప్రయత్నించగలమని చైర్మన్ పత్రికా ప్రకటనలో హామీయిచ్చారు.

రాష్ట్ర సచివాలయం వద్ద ప్రభుత్వోద్యోగుల ధరణ

ధరల పెరుగుదల నిరోధించాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14 — ధరలు తగ్గించాలి, చౌక డిపోలలో నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి. కేంద్రంతో సమానంగా డి. ఎ. పెంచాలని, 250 రూపాయల కనీస వేతనం ప్రాతిపదికగా వేతనాలు నిర్ణయించాలని కోరుతూ నేడు రాష్ట్ర సచివాలయంముందు జంటనగరాలకు చెందిన టీచర్లు, ఎన్. జి. ఓలు, నిర్వాహక తరగతి ఉద్యోగులు, ప్రెస్ కార్మికులు, పైద్యోద్యోగులు "ధరణ" జరిపారు.

సంయుక్త కార్యాచరణ సంఘపు నేత శ్రీ ఎ. శ్యామసుందరరావు "ధరణ"కు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రభుత్వం శ్రీ బి. వి. రామకృష్ణారావు, శ్రీ ఆమోసేలను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరారు. కేంద్రంతో సమానంగా పీటీ కాంపెన్సేటరీ అలవెన్స్ ఇవ్వాలనికూడా కోరారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రస్తుతం కాలు జరుపుతున్న దీర్ఘకాలిక పోరాటంలో ఈ "ధరణ" కార్యక్రమం ప్రారంభం మాత్రమేనని ఆయన ఉద్ఘాటించారు.

ఈనాడు మంత్రి పట్టుబట్టి శ్రీ వి. వి. రామారావారి, శ్రీ ఎ. రామకృష్ణం, శ్రీ ఎ. శ్రీరాములు కూడా ఉద్యోగుల మద్దతేంది ప్రసంగించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు తమసమ్మెను విరమించి మే 13 వ తేదీన తిరిగి పనులకు హాజరైనట్లు తిరువేంద్రం వార్త.

రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల వత్తిడి

పెక్కు అంశాలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతూ

న్యూఢిల్లీ, మే 14 — రాజ్యసభలో నేడు ప్రతిపక్ష సభ్యులు పెక్కు అంశాలను లేవనెత్తుతూ వాటిపై ప్రభుత్వం ప్రకటనలు చేయాలని వత్తిడి చేశారు. నేడు రాజ్యసభ సమావేశాల ఆరంభంలో ప్రకటనకు అడిగిన వాటిలో గోధుమ, పనివారి ధరలు, ఆంధ్రప్రదేశ్ నదీ, నదీజల వివాదాలు వంటి అంశాలు వున్నాయి.

యు. పి., పంజాబ్‌లలోని మార్కెట్లకు కొత్త గోధుమలు రావడంలేదని శ్రీ ప్రకాశ్ వీరేంద్ర అన్నారు. గోధుమ పేరిణ రైతులకు ధర విరయం పనివ్యవస్థపై ప్రభుత్వం ఎమి తీర్మాలు తీసుకున్నదో ప్రకటనచేయాలని ఆయన వ్యవసాయ శాఖ మంత్రిని కోరారు.

నర్మదా నదీజలాల వివాదంపై నిర్ణయం చేయడంలో జాప్యం గురించి శ్రీ శైలాన్ సేఠ్ విమర్శించారు.

కొట్టాయం సమీపాన వాగమనడం వద్ద మే 14వ తేదీన కొత్త రవాణా సంస్థకు చెందిన ఒక ఎక్స్‌ప్రెస్ బస్సుకీ ఎదురుగా ఒక లారీతోసహా ఇద్దరు దుర్మరణం చెందారు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
మెట్రో జంక్షన్, దాలా గార్డెన్స్, 110, సరోజినీదేవి రోడ్ విశాఖపట్నం * సికింద్రాబాద్
ప్రభుత్వంచే గుర్తించబడిన
ఈ దిగువ కోర్సులకు/ ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా, స్వయముగా కేంద్రంలోనికి ప్రవేశముకలదు. అప్లికేషన్ ఫారములోనుండి ప్రాస్పెక్టస్ ఖరీదు రు.3/M.O. ద్వారా రు.3-50
1. A. M. I. E. — స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరోనాటికల్):—స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.Chem.E. (కెమికల్) — స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజనీరింగ్) (U. K.)
ఈ పైకోర్సులన్ని B E. డిగ్రీకి సమానము.
6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., L M.E., L.E.E. & L.E.C.E.:— (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8 A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning
ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి యస్‌సి., ఇంజనీరింగ్ డిప్లొమా. మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు
సౌకర్యములు:— లైబ్రరీ ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి. లాబరే

1971 మే 15	1971 మే 16
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible] తెల్ల 4.27	[illegible] పూర్వార్థం పూర్తి
[illegible] 10.[illegible]	తర్వాత [illegible] 11.18 వంటి
11.00 వరకు	1.[illegible] వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఇందిర – ముజిబ్ చర్చలు

వ్యక్తుల మధ్యవలె దేశాలమధ్య కూడా సుహృద్భావం, పరస్పర అవగాహన వుండాలేకాని పరిష్కారంకాని సమస్య ఏమి వుంటుంది?

అవి రెండు లోపించినప్పుడు చిన్న సమస్య అయినా పెద్ద సమస్యగా కానవస్తుంది; గోటితో పోయేదానికైనా గొడ్డలి అవసరమౌతుంది.

ప్రస్తుతం న్యూఢిల్లీలో ఇండియా, బంగ్లాదేశ్ ప్రధానుల మధ్య జరుగుతున్న చర్చల పరిశీలి పరిశీలిస్తే సుహృద్భావం, పరస్పర అవగాహనలతో సాధించలేనిదంటూ లేదనిపిస్తుంది.

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య సమస్యలు లేకపోలేదు. వీటిలో ముఖ్యమైనది ఫరక్కా బ్యారేజి సమస్య. ఇది బంగ్లాదేశ్ పాకిస్తాన్ అధీనంలో వున్నప్పుడు ఆ ప్రభుత్వం వారపత్వంగా మిగిల్చిన సమస్య.

లోగడ ఈ సమస్యపై నేటి బంగ్లాదేశ్ ప్రజలతోసహా పాక్ ప్రజలలో అక్కడి ప్రభుత్వం విషబీజాలు నాటింది. ఈ బ్యారేజివల్ల వర్షాకాలంలో నేటి బంగ్లాదేశ్‌లో వరదలువచ్చి అక్కడి ప్రాంతాలు మునిగిపోతాయని, వేసంగిలో దానికి సరిగా నీరు సప్లయికాదని, ఇందుకు ఈ బ్యారేజివద్ద ఇండియా నెలకొల్పిన యంత్రాలే కారణమని పాక్ ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లను ప్రచారం చేసింది.

కాగా, బంగ్లాదేశ్‌కు ఈ సందర్భంలో ఏర్పడి వుండడానికి అవకాశంగల అపోహలను తొలగించే నిమిత్తం ఫరక్కా బ్యారేజి విషయంలో ఉభయదేశాలకు అంగీకారయోగ్యమైన ఒప్పందం కుదిరేవరకు ఆ బ్యారేజిని ఉపయోగించబోమని ఇండియా స్పష్టంచేసింది.

ఇటీవే మరికొన్ని సమస్యలు కూడా వున్నవి. ఉభయ దేశాలలోను ఒక దేశానికి చెందిన "లంకలు" రెండవ దేశంలో కొన్ని వున్నాయి. ఈ సమస్యను కూడా పరస్పర సుహృద్భావంతో పరిష్కరించుకోవడం సుసాధ్యమే.

పోతే, రాజకీయ పాన్నిహిత్యం కంటె ఆర్థిక సహకారం రెండు దేశాలమధ్య సంబంధాలను దృఢతరం చేయగలదని ఇటీవలి చరిత్ర నేర్పిన పాఠాన్ని ఇండియా, బంగ్లాదేశ్‌లు అర్థం చేసుకున్నందువల్ల, ఉభయ దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాల పటిష్ఠతకు, విస్తృతికి ప్రస్తుతం ఢిల్లీ చర్చలలో తీవ్ర కృషి జరగడం ముదావహం.

రెండు దేశాలలోని జనుము పంటకు విదేశాలలో అధికంగా మార్కెట్లను సంపాదించడం, రెండు దేశాల పరిహద్దులలోను జరుగుతున్న దొంగ రవాణాను అరికట్టడం మొదలైన సమస్యలపైకూడా ఢిల్లీ చర్చలలో నేడో, రేపో ఒప్పందం కుదరనున్నది. ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య పరిష్కారాతీతమైన సమస్యలులేవని ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు భావిస్తున్నాయి.

అయితే, ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య గల ఈ సుహృద్భావం కొన్ని దేశాలకు కన్నెర్ర కావచ్చు. ఒక ప్రక్క న్యూ ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధి, ప్రధాని ముజిబుర్ రహమాన్‌ల మధ్య చర్చలు జరుగుతున్న సమయంలోనే మరొకవంక పీకింగ్‌లో ప్రధాని భుట్టో, ప్రధాని చౌ-ఎన్-లైల మధ్య చర్చలు జరగడం యాదృచ్ఛికమేనని అనుకున్నప్పటికీ, ఇందో-బంగ్లాదేశ్ మైత్రి పటిష్ఠంకావడం ఆ రెండు దేశాలకు గిట్టని విషయమన్నది బహిరంగ రహస్యమే. రెండు దేశాల మధ్య విభేదాల సృష్టికి అవి ఏవో ప్రయత్నాలు చేయవచ్చు.

అయినా, ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య ఇప్పటి సుహృద్భావం, పదవగాహన కొనసాగినంతకాలం ఆ రెండు దేశాల మైత్రిని ఏ దేశం భగ్నంచేయలేదనడం నిస్సందేహం.

సంప్రతింపులకు కేంద్ర మంత్రి శ్రీ మిశ్రా పరతు

సమ్మెను ఉపసంహరించి, చిత్తశుద్ధితో చర్చలు జరపాలని సూచన

న్యూఢిల్లీ, మే 13— సమన్వయ సంఘంతో సంప్రతింపులు ప్రారంభించడానికి ముందు సమ్మెను ఉపసంహరించాలని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు స్పష్టం చేశారు.

రైల్వే పనివారల కొత్త అభ్యర్థనల విషయంలో సంప్రతింపులద్వారా సమస్యను పరిష్కరించాలని అందరితో ప్రభుత్వం వుందని అన్నారు.

సంప్రతింపులకు చిత్తశుద్ధితో ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో జరగాలని ఆయన శ్రేణుల వారితో మాట్లాడుతూ అన్నారు.

అయితే బోనస్ ప్రభుత్వ రంగంలోని ఇతర పరిశ్రమలలో వారితో సమానంగా వేతనాలు ఇవ్వడం సమస్యలపై మాత్రం ఇప్పుడు తర్వాత జరిపే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

బోనస్ విషయంలో సమిక సంఘం ఒప్పిక కోసం వేచివుండడం సముచితమని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని కార్మికులకు బోనస్ చెల్లించాలని బోనస్ సమీక్షసంఘం సిఫారసులనే పై రైల్వే కార్మికులకు బోనస్ చెల్లిస్తారా అని ప్రశ్నించగా ముందుగానే సమస్యపై ఒక నిర్ణయానికి రాకపోవడం మంచిదికాదని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. పెన్షన్, గ్రాటిటీ ప్రయోజనాలు సమకూర్చడంలో సమానమయినా ఇతర పరిశ్రమలలో వారికి లేవని అన్నారు.

సమ్మె పరిస్థితిని గురించి వివరిస్తూ నేడు కొద్దిగా పదివేలమంది కార్మికులు పనులలో చేరారని అన్నారు.

మొత్తం ఎనిమిది కోర్కెలలోను అన్ని కోర్కెలపై అంగీకారం కుదిరిందని అన్నారు.

త్రిమూర్తి పథకం ప్రభుత్వం మూడించిన పథకం కాదని, అయినప్పటికీ ప్రభుత్వం ఈ పథకానికి కట్టుబడివుందని అన్నారు.

ఇప్పుడు 65 నుంచి 75 శాతం పైగా సమస్యలు పరిష్కరించబడ్డాయని తెలిపారు.

రైల్వేలలో సాధారణ పరిస్థితి రాబోతోందని, సమ్మె జరగడమే ఇందుకు కారణమని అన్నారు

సమ్మె ఎంతకాలం సాగదని ఆయన అన్నారు.

"సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదిరితేనే సమ్మె విరమణ"

రైల్వే పనివారల సమన్వయసంఘం దృఢవైఖరి

న్యూఢిల్లీ, మే 13—రైల్వే పనివారల కోర్కెలపై సంప్రతింపులు జరిపితే, మొత్తం సమన్వయ సంఘం సమ్మెతో ప్రభుత్వం జరపతలపెట్టిందని కార్మిక నాయకులు నేడు స్పష్టంచేశారు.

ఈ విషయం శ్రీ ప్రియగుప్త, ఇతర పత్రికలు నేడు వివరించారు.

సంప్రతింపులకు ముందు శ్రీ పెర్నాండెజ్‌ను, ఇతరులను విడుదలచేయాలని కోరడంలేదని అన్నారు.

సంప్రతింపులను కె ఇలో జరపవచ్చునని, లేదా కె ఇలోని వారిని సంప్రతింపులు జరిగే స్థలానికి తీసుకువచ్చి సంప్రతింపుల అడ్డంగా తిరిగి కె ఇలకు తీసుకువెళ్ళవచ్చునని వారు వివరించారు.

సంప్రతింపులద్వారా పరిష్కారం కుదరకపోతే సమ్మెను ఉపసంహరించే ప్రశ్న లేదని ప్రభుత్వ పరిశ్రమలలో వారితో సమానంగా వేతనాలు ఇవ్వడం సమస్యలపై మాత్రం ఇప్పుడు తర్వాత జరిపే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

బోనస్ విషయంలో సమిక సంఘం ఒప్పిక కోసం వేచివుండడం సముచితమని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని కార్మికులకు బోనస్ చెల్లించాలని బోనస్ సమీక్షసంఘం సిఫారసులనే పై రైల్వే కార్మికులకు బోనస్ చెల్లిస్తారా అని ప్రశ్నించగా ముందుగానే సమస్యపై ఒక నిర్ణయానికి రాకపోవడం మంచిదికాదని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. పెన్షన్, గ్రాటిటీ ప్రయోజనాలు సమకూర్చడంలో సమానమయినా ఇతర పరిశ్రమలలో వారికి లేవని అన్నారు.

సమ్మె పరిస్థితిని గురించి వివరిస్తూ నేడు కొద్దిగా పదివేలమంది కార్మికులు పనులలో చేరారని అన్నారు

మొత్తం ఎనిమిది కోర్కెలలోను అన్ని కోర్కెలపై అంగీకారం కుదిరిందని అన్నారు.

త్రిమూర్తి పథకం ప్రభుత్వం మూడించిన పథకం కాదని, అయినప్పటికీ ప్రభుత్వం ఈ పథకానికి కట్టుబడివుందని అన్నారు.

ఇప్పుడు 65 నుంచి 75 శాతం పైగా సమస్యలు పరిష్కరించబడ్డాయని తెలిపారు.

రైల్వేలలో సాధారణ పరిస్థితి రాబోతోందని, సమ్మె జరగడమే ఇందుకు కారణమని అన్నారు

సమ్మె ఎంతకాలం సాగదని ఆయన అన్నారు.

"కేరళ ప్రభుత్వానికి వెంటనే ప్రమాదం లేదు"

ముస్లింలీగ్ నాయకుని ప్రకటన

కొచ్చిన్, మే 13— కేరళలో మిశ్రమ మంత్రివర్గానికి వెంటనే ప్రమాదం వస్తుందని తాను భావించడం లేదని ముస్లిం లీగ్ పార్టీ నాయకుడు ఇబ్రహీం సులేమాన్ సయిత్ (లోక్ సభ) అన్నారు.

ప్రత్యర్థివర్గం నాయకులతో సంప్రతింపులు జరిపిన తరువాత ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ రెండు వర్గాలవారు ఒప్పందానికి వచ్చేవరకు మంత్రి వర్గానికి ప్రమాదం తొలగినట్లు తాను చెప్పజాలనని అన్నారు.

కాంగ్రెస్ పక్షపాతి శ్రీ డి. డి. పూరి నవలగిమ్, అశాంతివహించిన ఒక తీరుల ద్వారా పక్షాలతో రాజీపడా చేయాలి దోరణిని అరికట్టేందుకు ఈ నవరణ బిల్లు అవసరమైనదని చెప్పారు.

బొంబాయివద్ద స్టేషన్ మాస్టర్‌కు కత్తిపోట్లు

10 వేల సగదు బహుమతి

న్యూఢిల్లీ, మే 13—పశ్చిమ రైల్వేలోని బొంబాయి వి. టి. శాఖలో పనిచేస్తున్న ఒక స్టేషన్ మాస్టరు పాటిపాంపై కత్తి రోటుకు గురయ్యాడు.

స్టేషన్ మాస్టరు పేరు టి. పి. మేయర్స్ అని. ఈయనను బెల్టులో అమర్చిన కత్తితో పొడిచారని. అయినను మూడు కత్తిపోట్లు తగిలినట్లు పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వి. డి. మెహతా చెప్పారు.

నిందితుని ప్రయాణికుడు పోలీసులకు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

10 వేలు సగదు బహుమతి

గాయపడిన స్టేషన్ మాస్టర్ శ్రీ టి. పి. మేయర్స్‌కు పది వేల రూపాయలు బహుమతిగా ఇస్తున్నట్లు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు ప్రకటించారు.

శ్రీ మెహ్రోత్రాతో భుట్టో రాజీ ధోరణి

పీకింగ్ మే 13— పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో, పీకింగ్‌లోని భారత ప్రతినిధి శ్రీ లలన్ మెహ్రోత్రాతో నేటి రాయబారం రాజీ ధోరణిలో మాట్లాడారు. శ్రీ మెహ్రోత్రా నిన్న భుట్టో గౌరవార్థం ఇచ్చిన విందులో పాల్గొన్నారు.

నేటి పాలకుల్రం తమ గౌరవార్థం ఇచ్చిన విందు సమయంలో శ్రీ భుట్టో వివిధ దేశాల రాయబారులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు.

శ్రీ భుట్టో రాకత ప్రతినిధి వైపు తిరిగి "ఉపఖండంలో శాంతి గురించి తర్వాత జరుగుతుంది" నిన్న మీరు పని మంచి పెళ్ళి పోతడం చాలా ఆశ్చర్యం కలిగించింది" అన్నారు.

రాజీనామా 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాశ్మీర్ పరిస్థితుల పరిష్కారం కనుగొనవలసిన అవసరం వున్నదని కూడా ఆయన అన్నారు.

తాష్కెంట్‌లో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

మే 20 వ తేదీన ప్రారంభం

మాస్కో, మే 14— ఆసియా, ఆఫ్రికా దేశాల అంతర్జాతీయ చలనచిత్రోత్సవం మే 20 వ తేదీన తాష్కెంట్‌లో ప్రారంభమౌతుంది.

ఈ ఉత్సవంలో ఇండియాతో సహా ఏడు దేశాలు పాల్గొంటున్నాయి.

ఈ ఉత్సవాలకి అధ్యక్షుడుగా పెక్కు యూరోపియన, అమెరికన్ దేశాల నిపుణుల నిర్మాతలు, సమీక్షకులు, యునెస్కో, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరౌతారు.

శ్రీ జార్జి ఫెర్నాండెజ్, మరి ముగ్గురి నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, మే 13—రైల్వే పనివారల సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్, కార్యాచరణ సంఘంలోని మరి ముగ్గురు సభ్యులు సమ్మె చేస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలపడానికి నిరాహారదీక్ష "నిరవధిక నిరాహారదీక్ష"ను ప్రారంభించారు.

శేరళ కాంగ్రెస్ తిరోగించి ప్రతిపక్షాలలో కొందరు పరిశీలనా మనోభావం వ్యక్తపరచినా ఇప్పటికీ ఈ పక్షానికి మద్దతు ప్రకటించారు. ఈ ఉత్సవాలకి ఇండియాతో సహా ఏడు దేశాలు పాల్గొంటున్నాయి.

ఈ ఉత్సవాలకి అధ్యక్షుడుగా పెక్కు యూరోపియన, అమెరికన్ దేశాల నిపుణుల నిర్మాతలు, సమీక్షకులు, యునెస్కో, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరౌతారు.

"ప్రజా స్వామ్యానికి అప్రతిష్ఠాకరం"

33వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ మే 13— తయారుచేసిన అసెంబ్లీలకు, పార్లమెంటు సభ్యులకు రక్షణ కల్పించడాన్ని చిల్లకుండాచేసే 33 వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యానికి అప్రతిష్ఠాకరమైనదని డి.ఎం.కె. సభ్యుడు శ్రీ టి. లక్ష్మణన్ నేడు రాజ్యసభలో అభివర్ణించారు.

శ్రీ లక్ష్మణన్ బిల్లును వ్యతిరేకిస్తూ, పార్లమెంటు సెలెక్ట్ కమిటీకి బిల్లును పంపాలని సూచించారు. ఈ సవరణబిల్లు కేరళ సి. పి. ఎం. ప్రభుత్వం కూలడానికి అధికారం ఎక్కువిధి కార్యక్రమ అని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ పక్షపాతి శ్రీ డి. డి. పూరి నవలగిమ్, అశాంతివహించిన ఒక తీరుల ద్వారా పక్షాలతో రాజీపడా చేయాలి దోరణిని అరికట్టేందుకు ఈ సవరణ బిల్లు అవసరమైనదని చెప్పారు.

విజయవాడకు డీసెల్, పెట్రోలు, కిరసనాయిలు

ఆరు ప్రత్యేక గూడ్సు రైళ్ళలో రాక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విజయవాడ, మే 13— రైల్వే సమ్మె ప్రారంభమయిన తరువాత విజయవాడకు ఆరు ప్రత్యేక గూడ్సు రైళ్ళలో పెట్రోలు డీసెల్, కిరసనాయిలు విశాఖపట్టణంనుంచి కాకినాడ స్టేషనుకు చేరినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. నీలంగోపాల్ నేడు తెలియజేశారు.

అదికాక విశాఖపట్నం నుంచి రోడ్డు ద్వారా ఆయిల్ టాంకర్లలో 755 కిలోలీటర్ల డీసెల్ ఆయిల్ వరకూ అయిందని ఆయన అన్నారు.

మామూలుగా ప్రతినెలా సరకూ అయే సరకుకంటె ఇప్పటికి 50 శాతం వివిధ రకాలనూనెలు ఇక్కడకుచేరాయని. అందుకు ముఖ్యంగా విశాఖపట్నం జిల్లా కలెక్టరును, రైల్వే డివిజనల్ అధికారి అభినందించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

ఆయిలు కొటాను పేకరించడానికిగాను అడివలో ఆర్. టి. ఓ.ను నియమించి, జిల్లా కలెక్టరు తెలియజేశారు.

మలబార్ మినహా దక్షిణ రైల్వేలో పరిస్థితి మెరుగుదల

పెక్కు రైళ్ళు పునరుద్ధరణ : అధికారుల వెల్లడి

మద్రాసు, మే 14— రైల్వేలలో సమ్మె ప్రారంభమయినది మొదలు సమస్యలు నెలకొనిపోయిన ఒలక్కోడు డివిజన్‌లోని పలక్కాడ్ ప్రాంతంలో విధులకు హాజరవుతున్న ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్నట్లు నేడు దక్షిణ రైల్వే అధికారులు తెలియజేశారు.

ఇతర డివిజన్‌లలో మాత్రం పరిస్థితి పూర్తిగా వుంది నిన్న మీటర్ గేజ్, బ్రాడ్ గేజ్‌లలోని సర్వీస్ రైళ్ళు పూర్తిగా నడిచాయి.

గూడూరులో తొమ్మిది గూడ్సు రైళ్ళు, మరి ఎనిమిది రైళ్ళను దక్షిణ మధ్యరైల్వేకు అప్పగించాడు. వీటిలో వీహారకు ఆహార పదార్థాలు రవాణా చేస్తున్న రైళ్లు ఒకటి. తర్వాత కేంద్రాలకు బొగ్గు సప్లయిచేసే రైళ్లు రెండు వున్నాయి.

మైసూరు డివిజన్‌లో పరిస్థితి మెరుగుదల

బెంగుళూరు మే 14— మైసూరు డివిజన్‌లో వ్యాపించిన, గూడ్సు రైళ్ళు నిర్వహణ పరిస్థితి పాషాణంగానే వుందని దక్షిణరైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే మైసూరులోని రైల్వే వర్క్‌షాపులో మాత్రం ఇంకా సమ్మె సంబంధించి పోయి వున్నాయి. అక్కడి కార్మికులు సమ్మెను బహిష్కరించడంలోనే సాగుతున్నది.

శ్రీ కె. క్యారేజీ పిల్లింది హాజరు ఎలా తగ్గుతుంది. ఈ పెషన్‌లో మామూలుగా రైళ్ళనిర్వహణకు ప్రతిబంధకాలు ఎర్పాటు చేశారు.

కర్ణాటకలో 550 మంది అరెస్ట్

రైల్వే సమ్మె ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటివరకు అరెస్టయినవారిసంఖ్య 550 కి పెరిగింది.

హుబ్లీ డివిజన్‌లో

హుబ్లి, మే 14— హుబ్లి డివిజన్‌లో సమ్మెదిగా పరిస్థితి నెలకొంటున్నట్లు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. కె. రామయ్య తెలియజేశారు.

హుబ్లి-గుంతకల్ వ్యాపించడంతోపాటు మరి 121 గూడ్సు రైళ్ళు నిన్న నడిచినట్లు ఆయన చెప్పారు. డివిజన్ మొత్తంమీద ఉన్న గైడుహోదాలలోనివారి సంఖ్య అరుగురు వుంటుందనికూడా ఆయన చెప్పారు.

శ్రీ నమ్బియార్ విజ్ఞప్తి

మద్రాసు, మే 14—రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం కార్యదర్శి కన్వీనర్ శ్రీ ఎం. నమ్బియార్ నిన్న ఒక ప్రకటనచేస్తూ రైళ్ళ నిర్వహణ విషయంలో అధికారులు చేస్తున్న "ఊహాజనిత స్థితి" ప్రకటనలకు మోసపోవలదని రైల్వే సిబ్బందికి విజ్ఞప్తిచేశారు. "గొంతెమ్మదనపు పరిష్కారం" సాధించాలని కోరారు.

అరెస్టయిన నాయకులను విడుదలచేసి, వారిపై కేసులు ఉపసంహరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

తమిళనాడు విద్యుచ్ఛక్తిబోర్డు కార్మికుల నిర్ణయం

మధురై మే 14— రైల్వే సమ్మెకు మద్దతుగా రేపు ప్రదర్శనలు నిర్వహించాలని తమిళనాడు విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల సంఘం కార్యవర్గం నిర్ణయించింది

తమిళనాడు గాంధియన్ సంస్థ విజ్ఞప్తి

సమ్మె పరిష్కారం. గాంధేయ పద్ధతులలో శాంతియుతంగా పరిష్కార పథానికి ప్రయత్నించవలసిందిగా తమిళనాడు గాంధియన్ సంస్థ పని రైల్వే సిబ్బందికి విజ్ఞప్తి చేసింది

మెంగుళూరులో పరిస్థితి మెరుగుదల

మెంగుళూరు, మే 14— మెంగుళూరు పెర్మనెంట్ వేస్టన్‌లో పరిస్థితి మెరుగౌతున్నట్లు రైల్వే అధికారి ఒకరు చెప్పారు.

శ్రీ కరుణానిధి సూచన

మద్రాసు, మే 14— సమ్మె జరుగుతున్నప్పటికీ తర్వాత జరుగవచ్చని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు సూచించారు.

ప్రస్తుత సంక్షోభం పరిష్కరించడానికి రెండేమార్గాలు వున్నాయని ఆయనాన్నారు. అవి- సమ్మె విరమణ తాత్కాలికంగా జరపడం. సమ్మె కాలంలోనే తర్వాతకు చొరవ తీసుకోవడం.

రెండవ ప్రతిపాదన పరిశీలనకు అవకాశం వుందని ఆయన అన్నారు.

సమ్మె విషయంలో శోధించి తీసుకోవాలని ఆయన ప్రధానికి ఒకటి విజ్ఞప్తిచేశారు.

ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ

మద్రాసు, మే 14— ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో విధులకు హాజరయ్యే ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్నట్లు ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ జె. మాథన్ నేడు ప్రకటించారు.

ఫ్యాక్టరీలో మొత్తం 13 వేల మంది ఉద్యోగులుకాగా 1300 మంది ఉద్యోగులు హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు కార్యక్రమం రద్దు

హైదరాబాద్, మే 14—మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు 16 నుంచి 18 వ తేదీవరకు నేడు జరుగవలసిన విజయవాడ ఆకివీడు పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు.

రైల్వే కాలనీపై కాంగ్రెసువాదుల దాడి

కార్మిక సంఘ నాయకుని ఆరోపణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, మే 14— కాంగ్రెసు నాయకులు కొందరు, గూండాలు, పోలీసుల సహకారంతో గత ఎదవ తేదీ రాత్రి మౌలాలీలోని రైల్వే కాలనీపై దాడి జరిపినారని ఆరోపిస్తూ దక్షిణ మధ్యరైల్వే కార్మిక సంఘం అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి పట్టుడు శ్రీ వి. రామారావు నిన్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు ఒక లేఖ వ్రాశారు.

దూటిలో పెరకపోతే ఉద్యోగాలనుంచి తొలగిస్తామని రైల్వే ఉద్యోగులను కాంగ్రెసు నాయకులు బెదరించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు.

వారి బెదిరింపులకు లొంగని 20 మంది ఉద్యోగులను అక్కడికక్కడే రోలీమలు అరిపుచేసి తీసుకెళ్ళారు. కిపేర్లకు లేఖన్న కోవరెటివ్ సోసైటీలో వున్నవారిని బెదిరించి ఆ సోసైటీని మూయించారని ఆయన అన్నారు

ఇండియాలో రైల్వే కార్మికుల సమ్మె

సోవియెట్ పత్రికల వ్యాఖ్యలు

మాస్కో, మే 14— ఇండియాలో ప్రస్తుతం జరుగుతున్న రైల్వే కార్మికుల సమ్మె గురించి సోవియెట్ వార్తాప్రతికలు, రేడియో అతి జాగరూకతతో వ్యాఖ్యానిస్తున్నాయి.

సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల, ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ సంక్షోభంపట్ల కూడా సోవియెట్ పత్రికలు, రేడియో సామగ్రి ప్రసరిస్తున్నాయి

కడచిన మూడు రోజులుగా రైల్వే కార్మికుల సమ్మెగురించిన వార్తలను సోవియెట్ కమ్యూనిస్టుపార్టి పత్రిక "ప్రావా", ప్రేడ్‌యావియస్ పత్రిక "ఇజ్వెస్టియా" ప్రచురిస్తున్నాయి.

రైల్వే కార్మికుల సమ్మె ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య సంఘర్షణ కాదని సోవియెట్ పత్రికలు తమ పాఠకులకు తెలియజేశాయి

అటి సంఘర్షణపట్ల ప్రభుత్వానికి అసక్తి లేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రకటనను "ప్రావా" విన్న ఉటంకించింది.

ఆర్థిక సమస్యల దృష్ట్యా రైల్వే కార్మికుల కోర్కెలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుందన్న అభిప్రాయాన్ని ఆ పత్రికలు వెలిబుచ్చాయి.

రైల్వే కార్మికుల సమ్మె ఇండియాలో పారిశ్రామికులకు గుణాత్మకమైనదిగా వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో మాదవ వ్యాపారాన్ని తిరస్కరించి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే చెప్పిన అంశాలను కూడా ఆ పత్రిక తెలియజేసింది.

ఢిల్లీ చర్చలలో ముజిబ్–ఇందిర అంగీకారం

న్యూఢిల్లీ, మే 13— ఇండియా, బంగ్లాదేశ్‌ల నడుమ కలిగిన విభేదాలను గురించి ఇరువురు ప్రధానులు గురించి ఇండియా, బంగ్లాదేశ్ ప్రధానుల చర్చలలో ఒప్పందం కుదరినట్టు తెలుస్తున్నది

బంగ్లాదేశ్ ఇండియా పరస్పరసహాయం గురించిన కూడా ప్రధానులు చర్చించారు. ఈ విషయం గురించి ఇరువురు ప్రధానులు ఏకీభవించినట్టు తెలియవచ్చింది.

"ఇరువురి ఇంకా శ్రీయుతులు విరేన్ మోజ్ (పి. పి. ఎం.) భూపేష్‌గుప్తా (పి. పి. ఐ.) ఎల్. కె. అద్వాని (జనసంఘ్), మధులిమాయి (ఎస్. పి.) రాజ్ నారాయణ్ (ఎస్. ఎస్. పి.), అబిల్ కాదర్, పి. టి. దండపాణి (డి. ఎం. కె.) వున్నారు.

సమ్మెకు పరిష్కారంపై ప్రభుత్వంతో చర్చలు

శ్రీ డాంగే, మధులిమాయిల వివాదం

న్యూఢిల్లీ, మే 13 — రైల్వే ఉద్యోగుల కోర్కెల గురించి ప్రస్తుతం జైలు పాలవుతున్న కార్యాచరణ సమితి సభ్యులు ప్రభుత్వంతో తర్చించవచ్చునా లేదా అన్న సమస్య ఇద్దరు సీనియర్ ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎస్ ఎ డాంగే (సి. పి. ఐ.) శ్రీ మధులిమాయి (ఎస్. పి.) నేడు విభేదించారు.

శ్రీ లిమాయి నిన్న శ్రీ డాంగేకు ఒక లేఖ వ్రాస్తూ, అసంపూర్తిగా వున్న ప్రస్తుత స్థితిలో కార్యాచరణ సమితి తర్చల వాక్యాన్ని తీసుకోవాలని అన్నారు. తర్చలు అంటూ జరిగితే మొత్తం సమితి సభ్యులతో జరగాలి. ఇందుకు అవసరమైన సమితి కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌ను విడుదలచేసి, తర్చల అనంతరం తప్పకుండా తీసుకోవచ్చునని ఆయన సూచించారు.

శ్రీ డాంగే నేడు ఆ లేఖకు సమాధానం వ్రాస్తూ, తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. జైలులోపల వున్నవారు తర్చలు జరపడంలో తప్పులేదని గతంలోని కొన్ని సంఘటనలను ఉదహరిస్తూ ఆయన వాదించారు.

అయితే జైలులో వున్న వారిని సంప్రతించిన అనంతరమే ఏదైనా ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతుందని శ్రీ డాంగే ఆ లేఖలో స్పష్టం చేశారు.

నీ ఏ.ఐ. సభ్యులెవరూ అరెస్టు కాలేదని భావించవలసిందని శ్రీ డాంగే మధులిమాయేను కోరారు. వేలాది కమ్యూనిస్టు కార్యకర్తలు కటకటాల వెనుక వున్నారని ఆయన పేర్కొన్నారు

బోనస్ కోర్కెను ప్రధాన మంత్రి తిరస్కరించినందున కూడా తర్చలు జరవాలన్న శ్రీ లిమాయి వాదనతో శ్రీ డాంగే ఏకీభవించలేదు. తర్చలలో చిన్నదానికన్న సంప్రతింపుల సమయంలో చిన్నదానిని తీసుకోవడం ముఖ్యంగా తీసుకుంటానని ఆయన చెప్పారు.

సమ్మె చేస్తున్న కార్మికుల "పోరాట" పైకలిని మహత్తర త్యాగాలను శ్రీ డాంగే ప్రశంసించారు. అయితే రైల్వేలు అనేవి ఒక పారిశ్రమికాలు. పర్యవసానంగా కాబట్టి రైల్వేలలో వెంటనే తిరగండి సమ్మె చేస్తూ కూర్చోవడం కుదరదని ఆయన హెచ్చరించారు. ఈ కారణంగా ప్రతి ఒక్కరు ఒప్పందం కోసం కృషి చేయాలి అని ఆయన సూచించారు.

ప్రభుత్వం దానికి అనువరిస్తున్న తీరు పట్ల ఆయన గుడి చేస్తూ పరిష్కారానికి త్రయాత్మకమైన కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా అవసరమని శ్రీ డాంగే పేర్కొన్నారు. "అవకాశంవుంటే జీలు అయకవున్న వారినయినా, ఈ ప్రతిష్ఠంభనను తొలగించేందుకు చేసే ప్రయత్నాన్ని విరోధించకండి" అని శ్రీ మధులిమాయికు ఆయన విజ్ఞప్తి చేశారు.

"సంప్రతింపులు సాధ్యమయేందుకు ఎవరు దోహదం చేసినా నాకు ఏ మాత్రం అభ్యంతరం వుండబోదు" అని ఆయన స్పష్టం చేశారు

రైల్వే సమ్మె పరిస్థితిపై ప్రధానితో రాష్ట్రపతి చర్చలు

పరిష్కారం సాధనకు తోడ్పాటును కోరుతు శ్రీ గిరికి ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 13 — రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం రైల్వే సమ్మె పరిస్థితిపై ప్రధాని మంత్రితో మాట్లాడి పరస్పరం అభిప్రాయాలు తెలుసుకున్నట్లు తెలిసింది శ్రీ గిరి ముర్మోరిలో తమ విశ్రాంతి కాలాన్ని అగ్గించుకుని, శనివారంనాడు రాజధానికి తిరిగివచ్చారు.

ప్రతిపక్ష నాయకుల ప్రతినిధివర్గం ఒకటి నేడు రాష్ట్రపతిని కలుసుకుని, పరిశ్రమలు, ప్రభుత్వ

చిత్తశుద్ధితో లక్ష్యాల సాధనకు తీవ్ర కృషి

కర్నూలులో కమర్షియల్ టాక్స్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మే 14— ఇక్కడి జిల్లాపరిషత్ హాలులో మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ టాక్స్ సి. ఎస్. టి. ఉద్యోగులు, మూడు వాణిజ్య తరగతి ఉద్యోగుల సంఘం ప్రథమ సమావేశాలకు వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ వి. వీరరాజు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సామాన్య మానవుడే విజయవంతమైన యువమంత్రి అన్నారు. వాణిజ్య పన్నులశాఖ సామాన్య మానవునికి, రాజ్యాంగానికి విధేయమై వుంటుందని అన్నారు.

అనోవియేషన్ ఆశయాలు, లక్ష్యాలు చిత్తశుద్ధితో అమలుపరుచుండ్వారా తమపై గల అంతగొండితనం, చికాకు తగ్గినప్పుడు ఆలోచనలనుంచి రక్షించుకోవాలని శ్రీ వీరరాజు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

సంధ్యాల కమర్షియల్ టాక్స్ అసోసియేషన్ శ్రీమన్ మహదేవపాలి సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కె. అప్పారావు, వెంకటరావు, రామకృష్ణయ్య, జి. వెంకటేశ్వర్లు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత శ్రీ పి. పిల్లన్న స్వాగతం పలకగా 1973-74లో కర్నూలు డివిజన్ నుంచి రాష్ట్రానికి 8.50 కోట్లు ఆదాయం అందించిందని తెలిపారు. రానున్న కాలంలో కొమ్మిది కోట్లు వసూలు చేయాలనుకుంటున్నారని ఆయన చెప్పారు.

శ్రీ బసన్న వందన సమర్పణ చేశారు. రాష్ట్రంలో ని అన్ని డివిజన్లలోను ఆశాపత్రి తాలిక రూపొందించేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక పెట్టాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

సెక్షన్ వివరయుంలో సివియారిటీ పరిగణనలోకి తీసుకోకూడదని సమావేశం అభ్యర్థించింది. అమ్మకపన్ను వసూళ్ల సంఘంలో తమ ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరింది.

కొత్త కార్యవర్గాలు

1974-75 సంవత్సరానికి ఈ కింది వారితో మాతన కార్యవర్గం ఎన్నుకుంది:

శ్రీ ఎస్. వెంకటరావు అధ్యక్షుడు, శ్రీ ఎం. వీరన్న అసోసియేట్ ప్రెసిడెంట్, శ్రీ పి. గోపాలరెడ్డి, శ్రీ ఎస్. అప్పారావు ఉపాధ్యక్షులు. శ్రీ కె. వీరబ్రహ్మాచారి, శ్రీ జి. పిల్లన్న ప్రధాన కార్యదర్శులు, సయ్యద్ మహబూబ్, శ్రీ ఎన్. బసయ్య కార్యదర్శులు. శ్రీ వి. కృష్ణారెడ్డి కోశాధికారి.

ధ్వజ తరగతి ఉద్యోగుల కార్యవర్గానికి అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి శ్రీ పులారెడ్డి, సహాయ కార్యదర్శులు శ్రీ హనీఫ్, శ్రీ చెన్నారాయుడు ఎన్నికయ్యారు.

నన్నుల వారోత్సవాలు

అంతర్జాతీయ నన్నుల వారోత్సవాలకు డాక్టరు కె. వి. కృష్ణమోహన్ అధ్యక్షత వహిస్తూ, యూనివర్సిటీలో నన్నుల పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించాలని సూచించారు. ప్రముఖులైన నన్నులకు డాక్టరేట్లు ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కోవలాం ప్రసంగిస్తూ, నన్నుల ప్లాంటింగ్ నైట్ టింగేర్ అడుగు వాడలో నడిపాలని అన్నారు. నన్నుల్ సూపరింటెండెంట్ శ్రీ ఇ. వి. రెడ్డి వార్షిక నివేదిక చదివారు. శ్రీమతి ప్రియ కోవలాం కృతజ్ఞతా ప్రదానం చేశారు.

శ్రీ నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

"కర్నూలు జిల్లాలో రైల్వే సమ్మె నామమాత్రమే"

కర్నూలు, మే 14— కర్నూలు జిల్లాలో రైల్వే ఉద్యోగుల సమ్మె నామమాత్రమేనని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ త్రివేదా వారావు ఎక్కడివారితో అన్నారు. కర్నూలు, ఆదోనిలో ఒక్కరు కూడా సమ్మెలో పాల్గొనలేదని తెలిపారు.

గూడ్స్, పాసింజరు రైళ్ళు మామూలుగానే నడుస్తున్నట్లు ఆయన చెప్పారు.

అంతరంగిక భద్రతా చట్టం కింద అరుగురు ఉద్యోగులను గతవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నంద్యాలలో 14 మందిని రక్షణ నిబంధనల కింద అరెస్టు చేశారు. ధోనీలో ఐదుగురికి శిక్షలు విధించారు.

విరాళాలు వసూలుజేసే ప్రయివేట్ వైద్య కళాశాలలు

న్యూఢిల్లీ, మే 14— కర్నాటక విరాళాలు వసూలుచేస్తున్న ప్రయివేట్ వైద్య కళాశాలలు మూసివేయాలంగాని. అటువంటి విరాళాలను విలువుచేయడంవల్ల వచ్చే నష్టాన్ని భర్తీచేయడానికి బాటికి ఆక్షేపణీయం చేయడంగాని చేయాలని రాజ్యసభకు చెందిన ఏటిషన్ వ్యవహారాల సంఘం ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

ఆ సంఘం 42 వ నివేదికను మొన్న పరిశీలించారు. విజయవాడ వద్ద ఇండియా కార్బైడ్ కర్మాగారం, ఆయిల్, డాక్టర్ సమ్మెకు సంబంధం లేదని, అతనికి రిక్షాపురోలువుందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

దేశ వ్యాప్తంగా నేటితో ఏడు రోజులుగా సమ్మె జరుగుతున్నా ప్యాసింజరు, గూడ్సు రైళ్ళు మామూలుగానే నడుస్తున్నాయని అధికార ప్రతినిధి చెప్పారు.

సమ్మె ప్రారంభమైనప్పటినుంచి నడుస్తున్న రైళ్ళు సికింద్రాబాద్ రైల్వే సేవలకు సకాలంలో వచ్చినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఆ వచ్చిన రైళ్ళలో ఢిల్లీ నుంచి దక్షిణ ఎక్స్‌ప్రెస్, పూనా నుంచి కొయ్యాయి ఎక్స్‌ప్రెస్, వాల్తేరు నుంచి హౌరా ఎక్స్‌ప్రెస్, మద్రాస్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ వున్నాయి.

సికింద్రాబాద్ సేవల్ నుంచి విజయవాడ ప్యాసింజరు సకాలంలో బయలుదేరింది.

పటాన్‌చెరు నుంచి ఏడు అతిల ప్యాసింజరు రైళ్ళను ప్రవేశపెడుతున్నారు.

ఇది ఇలా వుండగా గత 24 గంటలలోను అంతరంగిక భద్రతా ఉల్లంఘనకు దేశ రక్షణ నిబంధనల కింద 58 మంది రైల్వే ఉద్యోగులను, ఇతరులను అరెస్టు చేశారు.

విశాఖపట్నం రైల్వే కాలనీవద్ద విడియు రైల్వే కార్మికుని ఇంటికి నిప్పుపెట్టడానికి నిప్పు ప్రయత్నం జరిగినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

విశాఖపట్నంవద్ద పదిమంది రైల్వే ఉద్యోగులకు అనుకూలాల జైలు శిక్ష విధించారు. విజయవాడ వద్ద ఇండియా కార్బైడ్ కర్మాగారం డ్యూటీకి హాజరు కావడంకు ఒక్కొక్కరికి 50 రూపాయల చొప్పున జరిమానా విధించారు.

కార్మిక నాయకుని ప్రకటన

రైల్వే అధికారులు సమ్మె చేస్తున్న ఉద్యోగులలోను, వారి కుటుంబాలలోను రైల్వే కాలనీలలోని ఇళ్ళనుంచి ఖాళీచేయమని కోరడం ద్వారా భయోత్పాతం కలిగించడానికి ప్రయత్నిస్తున్నారని దక్షిణ మధ్య రైల్వే కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ నేడు చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.

ఈ వివరయంలో అధికారులు పోలీసులు, రైల్వే రక్షణదళం సహాయం తీసుకుంటున్నారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇళ్ళనుంచి ఖాళీ చేయమని నోటీసులు యిచ్చిన యిళ్ళవారు ఆ నోటీసులను సమస్యయి వచ్చామనికి ఎంఎంతవలసిందని. రైల్వే అధికారులపై న్యాయపర్యవేక్షణ జరుగుతుందని ఆయన అన్నారు.

సూర్యాపేటవద్ద కారు-లారీ ఢీ

శ్రీమతి, ముగ్గురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, మే 14 — హైదరాబాద్ నుంచి విజయవాడ వైపుకు వెడుతున్న కారు, నల్లొండ జిల్లా కర్తంగు సమీపంలో సామలగూడెం గ్రామంవద్ద లారీ ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న శ్రీ అక్కడికక్కడే మరణించింది.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన అధికారులు శ్రీ ఎ. పి. రావు, జగన్నాథరావు, శ్రీ ఆర్. ఎస్. బోస్, జగన్నాథరావు సోదరి శ్రీమతి కాంత ప్రయాణిస్తున్న కారుకు ఈ దుర్గతి సంభవించింది. శ్రీమతి శారద అక్కడికక్కడే మరణించారు. ఆమె మూడు రోజుల క్రితమే అమెరికానుంచి ఇండియా వచ్చినట్లు, వస్తున్నట్లు కాశీ ఉన్న వెంకటరావు తెలిపారు.

మిగతావారికి సూర్యాపేట ఆసుపత్రిలో తరలించారు.

ప్రమాదం జరగ విన్న వెంటనే నల్లొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గుడుపాటి రావు, డి. ఎస్. పి. శ్రీ తిరుపతిరెడ్డి ఆ ప్రదేశానికి వెళ్ళి క్షతగాత్రులను సూర్యాపేట చేర్చించారు.

బందరులో ఎల్. ఐ. సి. ఉద్యోగుల సమ్మె

బందరు, మే 14— రైల్వే సమ్మెకు సంఘీభావంగా రేపు జరుగనున్న ఒక రోజు సమ్మెలో తాము కూడా పాల్గొనబోతున్నట్టు జీవిత బీమా సంస్థ మచిలీపట్నం డివిజన్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వి. నాగేశ్ ప్రకటనలో తెలియజేశారు.

కరాటక లెజిస్లేటివ్ కౌన్సిల్ చెయిర్మన్‌గా పదవీస్వీకారంచేసిన శ్రీ ఎస్. డి. గిరాంకర్ మే 13 వ తేదీన మాట్లాడుతూ, కౌన్సిల్ ప్రెసిడింగ్ అధికారి పదవి కాలపరిమితి అరేళ్ళు వుండాలని సూచించినట్టు బెంగుళూరు వార్త.

ఒంగోలు బస్సు డిపోలో ప్రయాణీకుల రద్దీ

రైల్వే కార్మికుల సమ్మెవల్ల ఆర్. టి. సి. అధికారులచే అదనపు బస్సుల ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, మే 14 — రైల్వే సమ్మె కారణంగా తలెత్తిన సమయమునకు మించిన జనసమ్మర్దముతో ఒంగోలు బస్సుస్టాండ్ రాత్రింబవళ్ళు ప్రయాణీకులతో నిండివుంటున్నది.

ఒంగోలు డివిజన్ జనరల్ మేనేజరు శ్రీ మలయన్, ఒంగోలుడిపో మేనేజరు శ్రీ పి. రామ్మోహనరావు రాత్రింబవళ్ళు ఎడతెరిపి లేకుండా సివిల్ బస్సులను వేసి, నడుపుతూ ప్రయాణీకులు గమ్యస్థానం చేరడానికి తోడ్పడుతున్నారు.

ప్రజలకు వ్యవసాయ పనులు లేనందున అధికవంద్యాకులు తిరుపతి యాత్రకు వెళుతున్నందున తమ డిపోనందు అన్నిరూట్లకన్నా తిరుపతికి ఎక్కువ బస్సులు వేసినట్లు తెలియజేశారు. ఒంగోలు డిపో నుంచి మామూలుగా 2 రకాల బస్సులుకాక అదనంగా పది బస్సులను, మొత్తం డివిజనుమీద కావలి, తిరుపతి మొదలగు డిపోల నుంచి 10 బస్సులను అదనంగా వేసినట్టు ఆయన తెలియజేశారు.

ఆదాయం ఇదివరకు కన్న రోజుకు డివిజనుకు 40 వేల రూపాయల ఆదాయం పెరిగినట్టున్నా, ఒంగోలు డిపోమీద 15 వేలదాకా అదనంగా వస్తున్నట్లు తెలియజేశారు.

ప్రయాణీకులకు నుంచివిడు, అధికంగా కల్పించినట్లు ఆయన చెప్పారు. ప్రయాణ వసతులతో రిజర్వేషను కొరకు కల్పించి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణీకులను పంపుతున్నట్లు తెలియజేశారు.

దొంగతనాలు

ఇదిలా వుండగా బస్సుస్టాండులో విరివిగా దొంగతనాలు జరుగుతున్నవి. రైలు దొంగలు కూడా బస్సుస్టాండు చేరినట్లు తెలుస్తున్నది.

రైల్వేసమ్మె మూలంగా వున్న పోలీసు సిబ్బందిని రైలు పేషమలందు కాపలాపెట్టినందున బస్సుస్టాండు లందు పోలీసువారు కనిపించుటలేదు.

మొన్న ఒక ఎక్కువ డాక్టరు తన కుటుంబముతో ప్రయాణ నిమిత్తమై వచ్చి బస్సు ఎక్కుటకు ప్రయత్నించుచుండగా, ఆ అధికారి భార్య పేనెవరో గుర్తు తెలియని వారు తెల్లటి పొడిని జల్లారని, పొడి శరీరమునిదనపడి వెంటనే దురద పుట్టినదని, ఆమె దురదకు తాళలేక వెంటనే పోడా కొట్టువద్దకు వెళ్ళి పోడాపీటితో కడిగినా దురదపోక, బాధపడుచుండగా, వెనకెక్కిన వంటిని తన్నుకుంటుపోయారని. అందులో సుమారు రెండు వేల రూపాయలు విలువగలిగిన బంగారు నగలు పోయినట్టు తెలుస్తున్నది.

అదే మాదిరిగా ప్రయాణీకులు బస్సులు దొరకక బాధపడువారు కొందరు. వస్తువులు పోయి కంగారు వెలిబుచ్చేవారు కొందరు బస్సు స్టాండులందు కనపడుతున్నారు.

రైల్వే సమ్మె మూలాన ప్రజలు ప్రయాణ వసతులు వరిగాలేక అధిక ప్రయాణ ఖర్చులతో, పరుగున ప్రయాణ వసతులు లేక నానా బాధలకు గురి అవుతున్నారు.

రైల్వే సమ్మె పరిస్థితి

రైల్వే కార్మిక సిబ్బంది సమ్మె ప్రారంభమై మొన్న టికి అయిదు రోజులైనా ఒంగోలులో సమ్మె పరిస్థితిలో ఎమ్మాత్రం మార్పులేదు. రైల్వే స్టేషనులో ఏ సమయంలో చూచినా స్టేషను మాస్టరు, అసిస్టెంటు స్టేషను మాస్టరు ఎవరు అసిసను మాత్రం కనబడుతున్నారు. వీరికితోడు పోలీసులారు అధిక సంఖ్యలో వున్నారు. ప్రయాణీకులు మాత్రం కనబడడంలేదు. అక్కడక్కడా ప్రయాణీకులు వచ్చి రైలు సమాచారం తెలుసుకొని విన్నపుహతోటిరిగి బస్సుస్టాండుకు చేరుతున్నారు. డ్యూటీలో వున్న రైల్వే అధికారులు బండ్లు రాకపోకల సమాచారం సరిగా చెప్పడంలేదు. అందువల్ల ప్రయాణీకులు స్టేషనుకు రావడం మానివేశారు.

సమ్మె విషయం గురించి రైల్వే అధికారులు 50 శాతం సమ్మెలో పాల్గొంటున్నారని, తెలియజేయగా, సమ్మె సరియైనది 75 శాతం సమ్మెలో పాల్గొంటున్నట్టు చెబుతున్నారు. కాని సమ్మె సరియైనది ఎంత వరకు ఎవ్వరు డ్యూటీలో చేరలేదని తెలుస్తున్నది. రైల్వే స్టేషనులోగాని, ఇతర ప్రాంతంలోగాని అధికారపక్షపు సంఘటనలు జరిగినట్టు వార్తలందలేదు ప్రశాంతంగా వున్నది.

వచ్చి, పోయే రైలుబండ్లు మాత్రం రద్దీతక్కువగా వుండటం ప్రయాణీకులకు వసతిస్తున్నవి. ఎప్పుడు వచ్చేది మాత్రం తెలియడంలేదు.

స్టేషనులోగల రైల్వే క్యాంటీన్‌గాని, టీ స్టాల్‌గాని పనిచేయడంలేదు.

వివాహ మహోత్సవం

విజయవాడ, మే 14— గుణదలకు చెందిన శ్రీ కొప్పనేని కృష్ణమూర్తి జ్యేష్ఠ పుత్రిక సౌభాగ్యవతి వీరవసంతాక్షికి, సమ్మెరూపకు చెందిన శ్రీ అత్తూరి వెంకటరామయ్య కనిష్ఠ పుత్రుడు చిరంజీవి బాలకోటయ్యకు 11 వ తేదీన కన్యాదాత వ్యవస్థ హంలో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెళ్ళికుమార్తె ప్రముఖ అణతత్వపు కథారచయితలు ఆశీర్వదించారు.

'పేదల సముద్ధరణకై పాటుపడాలి'

గన్నవరం బ్లాక్ కాంగ్రెసు కార్యకర్తలకు మంత్రిహితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెనమలూరు, మే 14 — గ్రామాలలోని పేదల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అదుగుటకై కాంగ్రెసుకార్యకర్తలు సమష్టి కృషిసల్పి, పేదల సముద్ధరణకై పాటుపడాలని, అరావకాలకు, దౌర్జన్యాలకు ఏమాత్రం భయపడక కాంగ్రెస్ కార్యకర్తలు పేద, నిజాయితీతో పనిచేయాలని మొత్తం పాయం త్రం గన్నవరంలో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తల సభలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మంత్రి శ్రీ తుమ్మలూరి సింగరాజు పిలుపునిచ్చారు.

గత నెల 28 వ గన్నవరంలో జరిగిన సంఘటనను ఆయన ప్రస్తావిస్తూ, మార్క్సిస్టు, కమ్యూనిస్టులకు ఇది కొత్త కాదని, ఉగ్రవాదులతో వచ్చిన అలవాటని, పేదల పేరుతో, పార్టి పేరుతో అన్నులు వసూలు చేసినవారిక్కడి పున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు బక్కతతో వుండి అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొనక తప్పదని. దాదాపు 40 లక్షల రూపాయలు సొమ్ము వస్తుందని, వచ్చే రెండు మూడేళ్ళలో జిల్లాలోని రహదార్లు అభివృద్ధి చెందుతాయని మంత్రి శ్రీ వెంకట్రావు వాగ్దానం చేశారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు పరిషత్ అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు గుజ్జాల వెంకటేశ్వరరెడ్డి, కానమండిలి పట్టాభి కలపాల మ్యూజ్రకాకారావు, కానమట్టయ్య అక్కినేని రాఘవరావు, కానమ పట్టయ్యలు ఆనందాబాయి దుగిరాల నారాయణరావు, పత్తిపాటి అదినారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

వర్ధన్నపేట సమితి ఉపాధ్యాయ సంఘం

వర్ధన్నపేట, మే 14— వరంగల్లు జిల్లా వర్ధన్నపేట సమితి ఉపాధ్యాయ సంఘ వర్షపన్ను సమావేశం యిటీవల జరిగింది. ఆ సమావేశంలో ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎం. కుమారిరావు, ఉపాధ్యక్షులు: కె. మాధవరావు, శ్రీ ఆర్. నరేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి, శ్రీ బి. బలయ్య, సహాయ కార్యదర్శులు: శ్రీ పి. వెంకటస్వామి శ్రీ ఎం. విద్యాసాగర్, కోశాధికారి శ్రీ ఎం. మధుసూదన్ రెడ్డి, సహాయక కార్యదర్శులు శ్రీ కె. వెంకట్రావు సర్వయ్య, శ్రీ బి. కొమరయ్య

కాకినాడ బి. టి. బి. విద్యార్థుల నిరసన సమ్మె

కాకినాడ, మే 14— మే 8 వ తేదీన నిరసన దినాన్ని పాటించవలసినదిగా కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు చేసిన విజ్ఞప్తి నమలరించి కాకినాడ బి. టి. బి. విద్యార్థులు తమ సమస్యలు వెంటనే పరిష్కరించవలసిందిగా కోరుతూ ఆ రోజు నిరసన సమ్మె చేశారు. తర్వాత విద్యార్థి నాయకులు ఊరేగింపుగా వెళ్ళి ఆర్. డి. ఓ.చుట్టు కలుసుకొని మెమొరాండం సమర్పించారు.

శ్రీకాశవాణి

గురువారం, మే 16

విజయవాడ

ఉ॥ 6.05 భక్తిరంజని. 7.15 సంస్కృత పరిచయం. 7.15 సంగీత కథన. 8.20 పి. ఆదిశేషయ్య: దేవస్వరం. మా॥ 11.45 చిత్రతరంగిణి. 12.05 శ్రీరంగం గోపాలరత్నం. 1.30 గ్రామలక్ష్మి. సా॥ 6.30 జానపదగేయాలు. 8.25 యువవాణి. 10.00 శ్రీరంగం గోపాలరత్నం.

హైదరాబాద్—ఎ

సా॥ 5.30 వి. వి. వీణారావు: వీణ. 6.30 గ్రామసీమలు. 7.15 ఇలా వాకిది. 7.45 చిత్రసీమ. 8.00 వ్యాఖ్యలు—వైద్యుల సలహాలు తయ్యారాతి. 9.15 పి. వరలక్ష్మి.

మద్రాసు—ఎ

ఉ॥ 6.35 ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి. 7.45 కె. ఆర్. గణపతి: వేణువు. ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్. పాల్గాట్ ఆర్. హరిహరన్: మృదంగం. మా॥ 12.04 కమల భావ్యం: గాత్రం. 1.04 చిత్రగానం. 1.30 ఎ.ఆర్. కన్నన్. సా॥ 5.04 తేడియూర్ ఆర్. నారాయణస్వామి. 8.04 ఎమ్. ఎస్. పద్మ. 9.15 సంస్కృత కార్యక్రమం. 10.30 చిత్రగానం.

మద్రాసు—బి

ఉ॥ 7.45 భక్తిగీతాలు. సా॥ 4.15 అఖిల సమితి. 6.30 మహిళా మండలి శ్రీలు కార్యక్రమం. 7.15 ఇళయరాజా. 8.20 అంజలి. 9.30 పాశ్చాత్య సంగీతం.

విజయవాడలో రైల్వే సిబ్బంది హాజరులో పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 14— విజయవాడలో రైల్వే సమ్మెదారులు దుగతరంగాంగా పనులకు హాజరయినట్టు తెలిసింది. పూర్తిగా పనిచేయని శాఖలు పెరుగుతున్నట్టు తెలిసింది.

డివిజనల్ సూపరింటెండెంటు కార్యాలయంలో కూడా గతరంగాంగా నేడు వచ్చిన సిబ్బంది సంఖ్య పెరిగింది.

ఉదయం పూట లైలేకాలనీ వద్ద రెండు బస్సులను ఒక డీసెల్‌కోచ్‌ని రైల్వే అధికారులు ఎక్కాలు చేయడంవల్ల కొంతమంది సిబ్బంది బస్సులలో ఎక్కలేక వెళ్ళారు.

తాడేపల్లి వద్ద ఇటీవల ఒక రైల్వే పని వారిని సమ్మెదారులు బెదిరించి ప్రకాశం బారాజ్ వద్ద పడివేసినట్టు కార్మికులు కూడా నేడు పనికి హాజరయ్యారు.

నేడు కూడా జి.టి.ఆర్. మెయిలు బస్సు, అలస్యంగా వచ్చాయి. అయితే వందలాది ప్రయాణీకులు రైల్వే సేవల్ వద్ద రిక్షా రాక కొరకు వేచివున్నారు.

వాల్తేరు డివిజన్‌లో రైళ్ళ రాకపోకలలో సాధారణ స్థితి

విశాఖపట్నం, మే 14— అగ్నేయ రైల్వేలోని వాల్తేరు డివిజన్‌లో ఇప్పుడు మొత్తం గూడ్స్ రైళ్ళు సమ్మెకు ముందు జరిగిన సాధారణంగా నడుస్తున్నట్టు డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. కె. చక్రవర్తి విన్న ఇక్కడి తెలియజేశారు.

ఈ డివిజన్‌లో వచ్చే పోయే 48 గూడ్స్ రైళ్ళకుగాను అధికారులు సమ్మెకాలంలో రోజుకు రెండు రైళ్ళు నడపాలని నిర్ణయించారు. గత శనివారం 44 రైళ్ళు నడపడం జరిగింది.

దక్షిణ మధ్య రైల్వేలో 17 మంది ఉద్యోగుల తొలగింపు

విజయవాడ, మే 14— దక్షిణ మధ్య రైల్వేలో రైల్వే సమ్మె సందర్భంగా బెదరింపు తర్జనలు. సమ్మె ప్రోత్సహిస్తున్న ఆరోపణలపై 17 మంది ఉద్యోగులను సర్వీసునుంచి తొలగించారు.

విశాఖపట్నంలో 12 మంది రైల్వే ఉద్యోగుల నిర్బంధం

విశాఖపట్నం, మే 14— ఇక్కడి ఒక కొట్టారి హోటలో వకాం చేసివున్న సుమారు 200 మంది రైల్వే రన్నింగ్ ఉద్యోగులను పోలీసులు నిన్న సాయంత్రం అకస్మాత్తుగా పట్టుకున్నారు.

పట్టుబడినవారిలో 12 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకొని, మిగిలిన వారిని వదలివేశారు.

విజయవాడ స్టేషన్‌లోని యాత్రికుల తరలింపుకై రైల్వే ఏర్పాట్లు

విజయవాడ, మే 14—రైళ్ళు రద్దు అయిన కారణాన గత పది రోజులుగా ఇక్కడ చిక్కుపడిపోయిన మహారాష్ట్రలోని జలగామ్‌కు చెందిన 200 మంది యాత్రికులు నిన్న వాల్తేరుకు వెళ్ళారు.

రైళ్ళు రాకపోకలు నిలిచిపోయిన పరిస్థితుల్లో ఇక్కడి 850 మంది యాత్రికులు వుండిపోయారు. ఇంకా యాత్రికులను ఎక్కడికాలంలో ఇక్కడినుంచి వంపడానికి రైల్వే అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

సమ్మె నిష్కారణమని రాష్ట్ర బలహీనవర్గాల నాయకుని ఖండన

హైదరాబాద్, మే 14—రైల్వే ఉద్యోగుల సమ్మె నిష్కారణమైనదని, దారి సమ్మెను ఖండిస్తూ, ఆంధ్రప్రదేశ్ అల్పసంఖ్యాక, బలహీనవర్గాల యువజన విద్యార్థి సంఘం కన్వీనర్ శ్రీ బి. సత్యం నిన్న ఒక ప్రకటన చేశారు.

రాజకీయనాయకులు తమ స్వార్థప్రయోజనాలకు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు.

దేవాలయాల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ స్కూల్స్

తిరుపతి సమీప గ్రామంలో పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తూ విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి, మే 14— ఇక్కడకు సమీపంలోని లాల్‌బహదూర్‌నగర్‌లో ఎలిమెంటరీ పాఠశాల నూతన భవనానికి విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాలకు గుర్తింపు ఇచ్చి, ఉపాధ్యాయులను నియమించవలసిందిగా ఆయన అధికారులను కోరారు.

గత పదుగు సంవత్సర్ల ప్రణాళికలను పూర్తిగా నిరుపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ విఫలమైనదని ఆయన అన్నారు.

రాష్ట్రం ఏలు ఆందోళనలకు లోనైన పరిణామంగా అభివృద్ధి కుంటువడిందని శ్రీ మండలి అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు వెనకొల్పవలసిందిగా బెంగాలీ, గుజరాతీ పారిశ్రామికవేత్తలకు గతంలో ముఖ్యమంత్రులు చేసిన ఆహ్వానాన్ని వారు అంగీకరించి. 200 కోట్ల రూపాయల పేరకు పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించారని ఆయన తెలిపారు. అయితే, ఆందోళనల ఫలితంగా వారు తమ నిర్ణయాలను మార్చుకున్నారు.

పారిశ్రామికీకరణ జరగకుండా ఉపాధి కల్పించడం అసంభవమని శ్రీ కృష్ణారావు ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో ని ప్రతిదేవాలయం ఒక రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహించాలని తాను ముఖ్యమంత్రికి మాటించినట్టు ఆయన చెప్పారు.

తిరుపతిలో భిక్షుకగృహం నిర్మించనున్నట్టు దేవస్థానం పాలక చైర్మన్ చేసిన ప్రకటనపట్ల మంత్రి హర్షం ప్రకటించారు.

శ్రీయుతులు అన్నారావు, చంద్రశేఖరయ్య, వెంకటేశ్యయ్య, రామకృష్ణ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పార్వతీపురం కుట్రకేసు విచారణ

జూన్ 17 కు వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మే 14— రెండవ అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ జి. వరదారెడ్డి పార్వతీపురం నక్సలైట్ కుట్రకేసు విచారణను వచ్చే నెల 17 వ తేదీకి వాయిదా వేశారు.

అంతకుముందు ప్రాసిక్యూషన్ న్యాయవాది కోర్టులో లాబలుచేసిన ఒక పిటిషనులో బెయిలు పొందిన ఇద్దరు ముద్దాయిలు పోలీసు సమక్షంలో విడుదలైన సందర్భాన్ని కేసు విచారణ సమస్తం కోర్టుకు హాజరుకావడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడినట్టు పేర్కొంటూ కేసు విచారణను నెల రోజులవరకు వాయిదా వేయాలని కోరారు.

ఈ కేసుకు సంబంధించిన ఇద్దరు నిందితులు కొంతకాలం క్రితం కోర్టులో దాఖలు చేసిన ఒక పిటిషనులో తమకు న్యాయవాదుల సహాయం సమకూర్చాలని అందేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. దానికి ప్రభుత్వం ఇంతవరకు సమాధానం ఇవ్వలేదు.

పార్వతీపురం కేసుకు సంబంధించిన నక్సలైట్ కోర్టులో వివాదాలు చేస్తూ, వాటిలో పాడుతూ రైల్వే ఉద్యోగుల సమ్మెకు తమ మద్దతు ప్రకటించారు.

శ్రీయుతులు కె. జి. వర్మయూ. డి. చౌదరి శేషేశ్వరరావు, ఇంకా రమణారెడ్డి రవూఫ్ రైల్వే ఉద్యోగుల సమ్మెను బలపరుస్తూ విడి విడిగా ప్రకటనలు చేశారు. శ్రీ శేషేశ్వరరావు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగుల పట్ల వివక్షత అవలంబిస్తున్న పెట్టిన వారిపై గైకొంటున్న చర్యలను ఖండించారు.

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

బీచ్ రోడ్డు, కాకినాడ

సభ్యులకు నోటీసు

కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశం కాకినాడ బీచ్ రోడ్డులో కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసులో 1974 జూన్ 12 బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఈ క్రింది వ్యవహారం పరిశీలన నిమిత్తం జరుగుతుందని ఇందుపూర్వకంగా తెలియజేయడమైనది:

1. కంపెనీల చట్టంలోని సెక్షన్ 81 (3) (b) క్రింద ఈ దిగువ పేర్కొన్న ప్రత్యేక తీర్మానాలను మార్పులతో కాని, మార్పులు లేకుండా కాని ఎకీకరించి. సరియగునో ఆమోదించుట.

"కేంద్ర ప్రభుత్వం అనుమతికి, కంట్రోలర్ ఆఫ్ కాపిటల్ ఇష్యూస్ అనుమతికి లోబడి, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఐ. ఎఫ్. సి. ఐ.) మంజూరు చేసిన 25 లక్షల రూపాయల ఋణంలో బదు లక్షల రూపాయలకు మించకుండా, ఐ. ఎఫ్. సి. ఐ అభిప్రాయ ప్రకారం కంపెనీ ఈక్విటీ షేర

నిరాశచెందిన జీవితానికి ఆశాజ్యోతి

తిరముల బలహీనతకు, లర్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక నుభవ్యాదులతో చికిత్స చేయబడును

పెండ్లిముందు-పెండ్లితర్వాతవంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు.

[గవర్నమెంటు రిజిస్టర్డు]

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3. ఫోన్: 74658

సంప్రదించువేళలు: ఉ॥ 8 నుండి సా॥ 1 గం॥వరకు, సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం॥ 9-30 వరకు. [ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

బస్ బోల్తాపడి ఆర్గురి దుర్మరణం

బర్ద్వాన్ సమీప గ్రామంలో దుర్ఘటన

బర్ద్వాన్, మే 14— ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలో డైవర్షాట్-కట్వా రోడ్‌పై ఒకానొక ఘోరమైన బస్సు ప్రమాదం సంభవించి ఆరుగురు మరణించారు. 30 మందికి గాయాలు తగిలాయి.

గాయాలు తగిలినవారిని కట్వా ఆసుపత్రిలో చేర్చారు.

"పీకింగ్ నాయకులతో చర్చలు ఫలప్రదం"

పాకిస్తాన్ ప్రధాని భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, మే 14— చైనీస్ నాయకులతో తన చర్చలు "ఫలప్రదమైనవి" అని పాకిస్తాన్ ప్రధాని భుట్టో విన్న చెప్పారు.

చైనా నాయకుల గౌరవార్థం నిన్న పీకింగ్‌లో తాను ఏర్పాటు చేసిన విందులో భుట్టో ప్రసంగిస్తూ పాకిస్తాన్, చైనాలమధ్య మైత్రి సహకారం కలియనున్నవని. ఇది "పక్కా రిలేషన్" విస్తరించనున్నదని చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో సెల్లడించింది.

పాకిస్తాన్-చైనా మైత్రి సిద్ధాంతాలు ప్రాంతీయతకు పెంపొందించనున్నవి అయన చెప్పారు. చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఆహ్వానాన్ని పురస్కరించుకొని భుట్టో ఎనిమిదిరోజుల చైనా పర్యటనకు వెళ్ళారు.

తమకు సహాయం చేసినందుకు చైనా ప్రజలకు కృతజ్ఞత తెలియజేయడానికి పాకిస్తాన్ ప్రజల అభ్యర్థనపై తాను ఈ పర్యటన జరుపుతున్నట్టు భుట్టో చెప్పారు.

పాకిస్తాన్ తన పొరుగు దేశాలన్నింటితో మైత్రిని కొనసాగిస్తున్నదని. అందులోనం కృషి చేస్తున్నదని అయన అన్నారు.

పాకిస్తాన్, చైనా మధ్య పాలసీస్థాన్ని గురించి ప్రస్తావిస్తూ రెండు దేశాల సామాన్యవాదాన్ని వ్యతిరేకిస్తున్నవని "మూడవ ప్రపంచం" శ్రేయస్సుకు కృషి చేస్తున్నవని భుట్టో పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్య

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య 25 సంవత్సరాలుగా వస్తున్నందాలు నెలకొనకపోవడానికి కారణమైన కాశ్మీర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని భుట్టో అన్నారు.

చౌఎన్-లై అస్వస్థత

ప్రధాని భుట్టోతో సన్న చౌఎన్-లై చర్చలు జరపనిలసివుంది కాని అస్వస్థతగా వున్నందువల్ల అయన సమావేశాన్ని రద్దు చేసుకొన్నట్టు పాకిస్తాన్ ప్రతినిధి విన్న పీకింగ్‌లో చెప్పారు.

75సంవత్సరాల వయస్సుగల చౌఎన్-లై అస్వస్థతకు గురైనారని అయన అన్నారు.

చైనా నాయకులతో భుట్టో విన్న మూడవ దఫా చర్చలు జరిపారు. చైనా ఉపప్రధాని యెయ్-సింగ్ చైనా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. తమ చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగినట్టు పాకిస్తాన్ ప్రతినిధి తెలియజేశారు.

చౌఎన్-లై గత శని, ఆదివారాలలో ప్రధాని భుట్టోతో చర్చలుజరిపారు. ఆ చర్చలలో మావో కూడా పాల్గొన్నారు. భుట్టోతో నిన్న కూడా చౌఎన్-లై చర్చలు జరపవలసివుంది కాని అస్వస్థత కారణంగా ఆ చర్చలు జరగలేదు.

ఢిల్లీ వర్గాల మౌనం

మొన్నటి పీకింగ్‌లో జరిగినవిందులో చైనా ఉపప్రధాని టెంగ్, పాకిస్తాన్ ప్రధాని భుట్టోజరిపిన సంభాషణలు - ఢిల్లీలో అధికార వర్గాలవారు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

నిన్న ఉదయం ప్రధాని ఇందిరా గాంధీ, ప్రధాని ముఖర్జీ రహమాన్‌లు జరిపిన చర్చలు, వారి ప్రసంగాలు ప్రస్తావనకు వచ్చాయి.

ఉపఖండంలో పరిణామాలను గురించి తన నాయకు లిద్దరూ చర్చించేటప్పుడు పీకింగ్‌లో చైనా, పాకిస్తాన్ నాయకులు చేసిన ప్రసంగాలు ప్రస్తావనకు వచ్చాయి

ఉపఖండంలో పరిణామాల విషయంలో సమితి తీర్మానాన్ని అమలు జరపాలని కొంత కాలంగా చెబుతున్న చైనా ఇప్పుడు తన ఇండియా వ్యతిరేక ధోరణి కొనసాగించుకు మరొక సాకుకోసం ఎదురు చూస్తున్నట్టు ఢిల్లీలో పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

భుట్టో ప్రసంగాలుకూడా ఎవరికీ అర్థం కావడంలేదు. పీకింగ్‌లో జరిగిన విందులో ఒకసారి ఉపఖండంలో సంబంధాల పునరుద్ధరణ గురించి ప్రస్తావిస్తూ, మరొకసారి ఇండియా సంపూర్ణతకు కొరకనివ్వంలో అందుకు పాకిస్తాన్ సిద్ధంగా వున్నదని చెప్పడం ఇక్కడ పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నది.

రెండు దేశాలమధ్య గల అన్ని సమస్యలను ద్వైపాక్షిక చర్చలద్వారా పరిష్కరించుకొనగలమని మేము ఒప్పందంలో పాకిస్తాన్ అంగీకరించింది

కాశ్మీర్‌లో విశేషమైన సమస్య ఏమి లేదన్నది ఇండియా అభిప్రాయంకాగా, ఏదైనా సమస్య వుంటే దాన్ని చర్చలద్వారా పరిష్కరించుకొనడానికి ఇండియా సిద్ధమేనని ఇటీవల సెహరాన్‌లో ప్రధాని ఇందిర స్పష్టం చేశారు.

కచ్చాతీవు భవిష్యత్తు సమస్య

శ్రీలంకా ఉప మంత్రి శ్రీ లక్ష్మణ్ జయకోడి వివరణ

కొలంబో, మే 14— కచ్చాతీవు భవిష్యత్తు గురించి శ్రీలంక, భారత ప్రభుత్వాల మధ్య జరుగుతున్న చర్చలలో చిక్కులు తలెత్తుతున్నట్టు కొన్ని భారతీయ పత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి శ్రీలంక ఉపమంత్రి శ్రీ లక్ష్మణ్ జయకోడి నిరాకరించారు.

ఈ దీవి భవిష్యత్తు నిర్ణయించడానికి పెక్కు ప్రతిపాదనలు పరిశీలనలో కలవని అయన అన్నారు. ప్రస్తుత దశలో ఆ ప్రతిపాదనలను వెల్లడించకూడదని శ్రీ జయకోడి చెప్పారు.

ఈ సమస్యకు త్వరలో పరిష్కారం కనుగొనబడన్నదనే ఆశాభావాన్ని అయన వ్యక్తం చేశారు.

గత ఏప్రిల్ నెలాఖరువరకు 116177 మంది భారతీయులను తరలించినట్టు అయన వెల్లడించారు.

డేవిస్ కప్ పోటీలు

రివర్స్ సింగిల్స్‌లో ఆస్ట్రేలియా గెలుపు

కలకత్తా, మే 14— తూర్పుమండలం డేవిస్ కప్ పైనల్స్‌లో నేడు జరిగిన మొదటి రివర్స్ సింగిల్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు జాన్ అలెగ్జాండర్ భారతీయ ఆటగాడు జస్టిన్‌పింగ్‌ను 8-6, 6-4, 6-3తో ఓడించారు.

ఈ పోటీ 38 నిమిషాలు జరిగింది

దీనితో ఉత్తర్వు డేవిస్ కప్ పైనల్‌లో ఆస్ట్రేలియా, ఇండియాలు సమానస్థాయికి వచ్చాయి.

కొట్టాయం, మే 14— సుమారు 73 కిలోమీటర్ల దూరాన వున్న ఇమిరివేద ఎస్టేట్-కొక్కడి పాలు పానింగి బస్ ప్రమాదానికి లోనైన పరిణామం 22 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

మొజాంబిక్ పట్టణంలో అల్లర్లు

బీరా, (మొజాంబిక్) మే 14— హిందూ మహా సముద్ర తీరంలోవున్న బీరా నగరంలో మొన్న అల్లర్లు జరిగిన తర్వాత పరిస్థితి నిన్న ప్రశాంతంగా వుంది.

మొన్న అక్కడ జరిగిన అలరలో అయిదుగురు ఆఫ్రికనులు ఒక శ్వేతజాతీయుడు మరణించారు.

పోర్చుగీస్ సైనిక ప్రభుత్వ నాయకత్వంలో దక్షిణ ఆఫ్రికాలోవున్న జనరల్ ప్రాంతపోర్టో డిగోయెన్ రాజధాని పట్టణంలో ఈ అల్లర్లు జరిగాయి.

భర్తలకు పొగొక్కక్కప్పుడు, తమ భార్యలు ఏం చేస్తున్నదీ తెలియదు. ఇంటి ఖర్చులో ఇక్కడ కొంత, అక్కడ కొంత, ఏదోవిధంగా తగ్గించడం, ఆ విధంగా పొదుపయిన మొత్తాన్ని నెలనెలా మార్గదర్శి చిట్‌లో వేసుకోవడం. ఇదీ, వారు చేసుకొనేది. అయితే, మార్గదర్శి చెల్లించే డివిడెండ్ల బట్టి, ఖర్చులో పొదుపు మొదటినెల తర్వాత, అంత ఎక్కువ బాధ అనిపించదు. చిట్‌కి చెల్లించవలసి ఉన్న అసలు వాయిదా మొత్తంకన్నా నెలనెలా మీరు ఎంతో కొంత తక్కువే చెల్లిస్తూ వుంటారు. పొదుపు చేసుకోడానికి ఇదే అన్నింటికన్నా, ఎక్కువ లాభసాటి సౌకర్యం అని మీరు అనుకోవడం లేదామరి? ముఖ్యంగా నెలనెలా పొందే డివిడెండ్లు మనపొయించుకొని నెలసరి వాయిదాలు తెల్లిస్తూ, అవసరమైనప్పుడు, ఒకేసారి పెద్దమొత్తం పొందేసౌకర్యం మార్గదర్శి మీకు కలిగిస్తున్నప్పుడు?

m

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చింత!

మార్గదర్శి

చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: అబిడ్ సెంటర్, హైదరాబాద్

బ్రాంచీలు: హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం

ఇంత డబ్బు ఒకేసారి ఏ దేవత నీ కిచ్చింది?



కొత్త చిట్‌లు

50000 రు. 1000 నెలకి	50 నెలలు			
20000 రు. 400 నెలకి	50 నెలలు	•	5000 రు. 100 నెలకి	50 నెలలు
10000 రు. 200 నెలకి	50 నెలలు	•	2500 రు. 100 నెలకి	25 నెలలు
5000 రు. 200 నెలకి	25 నెలలు	•	2500 రు. 50 నెలకి	50 నెలలు

ప్రెసిడెంట్ పదవికి నిక్సన్ రాజీనామాచేసే సమస్య లేదట

అమెరికన్ మంత్రి ప్రకటన

వాషింగ్టన్, మే 14— ప్రెసిడెంట్ పదవికి తాను ఎట్టి పరిస్థితులలో కూడ రాజీనామా చేయబోనని నిక్సన్ చెప్పినట్టు అయనమంత్రి వర్గం సభ్యుడు ఒకరు చెప్పారు.

ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖ మంత్రి కాస్పర్ వీన్‌బెర్గర్ ఇన్ ఓవర్ అమెరికా మాట్లాడుతూ ప్రెసిడెంట్ నిక్సన్ రాజీనామా చేయబోనని చెప్పారు.

వాటర్ గేట్ వివాదంలో కీలకాగ్ర పరుకు మూడో వెల్వంటి నిక్సన్ ఇప్పటికే మొదలిస్తున్నట్టు వైట్‌హౌస్ తెలియజేసింది.

వోటర్ గేట్ కీలకాగ్ర పరుకు ఎందుకు తీసివేయలేదు అన్నదానికి వివరణ ఇవ్వలేదు. 38 శాతం ప్రజలు మాత్రమే నిక్సన్ అధికారంలో వుండాలని కోరుతున్నట్టు ఈ సర్వేవల్ల వెల్లడైనది.

ప్రెసిడెంట్‌ను అభిశంసించడం దేశానికి వినాశకరం కావచ్చునని ప్రజలు భయపడుతున్నట్టు కూడా సర్వే తెలియజేసింది.

"వాటర్‌గేట్ టేపులను ఇంకా ఇచ్చే సమస్య లేదు"

ప్రెసిడెంట్ నిక్సన్ మరికొన్ని వాటర్ గేట్ టేపులను కోర్టుకు అందజేసే సమస్య లేదని అయన న్యాయవాది ఫ్రెడ్ బుజార్డ్ ప్రకటించారు. టేపులు అందజేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వు జారీ చేసినా, కాంగ్రెసు కోరినా నిక్సన్ తిరస్కరించారని అయన వ్యవహరించారు.

53 శాతం ప్రజలు నిక్సన్ రాజీనామా కోరుకున్నారట

అభిశంసన పై ప్రెసిడెంట్ నిక్సన్ తన పదవికి రాజీనామా చేయాలని అమెరికన్ ప్రజలలో 53 శాతం మంది కోరుకున్నట్టు "టైమ్" పత్రిక జరిపిన సర్వేలో వెల్లడైనది. గత బుధ, గురువారాలలో టెలిఫోన్ కాల్స్‌ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలలో ఈ సర్వే జరిపారు. 38 శాతం ప్రజలు మాత్రమే నిక్సన్ అధికారంలో వుండాలని కోరుకున్నట్టు ఈ సర్వేవల్ల వెల్లడైనది.

ప్రెసిడెంట్‌ను అభిశంసించడం దేశానికి వినాశకరం కావచ్చునని ప్రజలు భయపడుతున్నట్టు కూడా టైమ్ తెలియజేసింది.

"వాటర్‌గేట్ టేపులను ఇంకా ఇచ్చే సమస్య లేదు"

ప్రెసిడెంట్ నిక్సన్ మరికొన్ని వాటర్ గేట్ టేపులను కోర్టుకు అందజేసే సమస్య లేదని అయన న్యాయవాది ఫ్రెడ్ బుజార్డ్ ప్రకటించారు. టేపులు అందజేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వు జారీ చేసినా, కాంగ్రెసు కోరినా నిక్సన్ తిరస్కరించారని అయన వ్యవహరించారు.

ఎక్కువ చెల్లించవలసివచ్చినా ఖాతాదారులు చిరునవ్వుతోనే చెల్లిస్తారు.

కారణం literoof ఆస్ఫాల్టిక్ షీట్లు!

లైట్‌రూఫ్ ఆస్ఫాల్టిక్ రూఫింగ్ షీట్లు ఇప్పుడు ఎక్కువ ధరే. అయితే వాణ్యం పెరిగినందున, మరియు దిగుమతి కారణాలవల్ల అది ఎక్కువ ధర క్రింద మనం రాదు.



★ చేతనిలో చల్లదనం
★ శీతాకాలంలో వెచ్చదనం
★ వాటర్-ప్రూఫ్
★ క్రిమి కీటకాదులకు లొంగనిది
★ తేలిక
★ వగలదు మరియు గట్టితనము కలది
★ అగ్నిని బొర నివ్వదు
★ ఉపయోగించుట తేలిక
★ పొడుపైనది

లైట్ రూఫ్ ఇప్పుడు మూడు వివిధ వాణ్యాలలో దొరుకుతుంది.
1 అర్డినరీ: రు. 7/-, డీలక్స్ 8/-, సూపర్ డీలక్స్ రు. 9/- చప్పున అదనం.

లైట్ రూఫ్ - ఆస్ఫాల్టిక్ రూఫింగ్స్‌లో అత్యుత్తమమైనది.

ఉత్పత్తి చేయువారు: లైట్ రూఫింగ్స్ లిమిటెడ్

(పిటి సహకారముతో తయారుచేయు ఎత్తైన వస్తువు)

125 లాయర్స్ రోడ్, గోపాలపురం, మద్రాసు-600086, ఫోను: 83478 & 83479

బొంబాయి ఆఫీసు: 175, సి.యస్.టి రోడ్ కలిన, గాంధాక్రజ్ ఈస్ట్, బొంబాయి-29, ఫోను: 536492/3/4

రీజనల్ ఆఫీసు: E-48 ఆనంద నికేతన్, న్యూఢిల్లీ-21.

బొంబాయి ఫ్యాక్టరీ నుంచి వచ్చే మూడు మాసాలలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.
కొత్త లైట్ రూఫ్ ఉత్పత్తుల కొరకు ఎదురుచూడండి.

డిస్ట్రిబ్యూటర్స్ మెస్సర్స్ బాలాజీ & కంపెనీ,
పెద్దిబొట్లవారి వీధి — గవర్నరుపేట — విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ. సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు. టెలిఫోను: నెంబరు. 1085

చిట్ టెండరు నోటీసు

నెంబరు. 5/74-75 తేదీ 25-4-1974

నీటివేసిన టెండర్లు లమినేట్ కాంట్రాక్టు పద్ధతి పై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద తెలిపిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేదీ 31-5-1974 మధ్యాహ్నము 3-00 గంటలవరకు ఐ. యస్. టి) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండరు అడిక్షన్ 3-30 గంటలకు మధ్యాహ్నము సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారి ద్వారా అధికారము పొందినవారిచేగాని తెరువబడును

టెండరు పెడ్యూలు కొరువారు తాము పనులు పనులకు పరియగు ఫారములో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజా పనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

పనుల నెంబరు	పనియొక్క పేరు	పనిని సంబంధించిన సివిల్ ఇంజనీరు	పైన పేర్కొన్న పనుల అంచనా విలువ	ప్రతిపాదన రావలసిన సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారము అమ్మే తేదీలు
1.	పుదాను-చిత్తూరు-పీలేరు బాయి రోడ్డు మైలు 87/5 వద్ద గడ్డి పురిర్మాణము చేయుట	చిత్తూరు	రూ. పై. 72-10	రూ 1.300/-	9 నెలలు	I నుండి III
2.	అనకాపల్లి-రేజేరు-కడప రోడ్డు కి. మీ. 58-00 నుండి 68-00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	తిరుపతి	72-10	2.050/-	9 నెలలు	I నుండి III
3.	పుంగనూరు-పురిపెర్ల-దినగొట్టగల్లు రోడ్డు కి.మీ. 30-40 నుండి 34-00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	తిరుపతి	72-10	1 110/-	6 నెలలు	I నుండి II

టెండరు పెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు-భవనములు) నెల్లూరు. నెల్లూరువారికి 22-5-1974 తేదీ పొయ్యంతం 5-00 గంటలలో చేరునట్లు దరఖాస్తులు పంపవలయును. దరఖాస్తులతో టెండరు పెడ్యూలు బదులు నిలవ కాలములో సూచించిన పదమూడు అ పనికి సంబంధించిన ఎగిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు-భవనములు) దీపిమువారి బాకీ "882 P. W. III అపర్ రెమిటెన్సెస్" పద్దునకు ఎ గవర్నమెంటు ప్రామిసరీ నోటా జమచేసిన తలలా జతచేసి పంపవలయును టెండరు పెడ్యూలు బదులు ఏ పరిస్థితులయందును వాపసు ఇవ్వబడదు

పైన ఉపహరించిన ప్రకారము ప్రతిపాదన సొమ్ము పదిరు ఎగిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు-భవనములు) దీపిమువారి బాకీ 843 Civil deposits I "రిటర్నబుల్ డిపాజిట్సు"కు చెల్లించిన తలలాలు పదరు టెండరుతో జత పర్చవలయును. అట్లు ప్రతిపాదన సొమ్ము చెల్లించిన తలలాలు జతపర్చనివి టెండర్లు పరిగణింపబడవు.

టెండరు పెడ్యూలు తేదీ 24-5-1974 నుండి 27-5-1974 వరకు పైన ఉపహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో పొందవలయును పోస్టుద్వారా టెండరు పెడ్యూలులు పంపబడవు. టెండరు పెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్దకువచ్చి స్వయముగా తీసికొనవలయును.

పదరు సూపరింటెండింగు ఇంజనీరు వారు ఎ టెండరునైనను, లేదా మొత్తము టెండర్లనైనను, ఎ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

సయ్యద్ బాద్‌షా మొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు.
ప్రజా పనులు, రహదారులు మరియు భవనముల శాఖ.
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

చైనాకు డాక్టర్ కోట్నీస్ మెమొరియల్ కమిటీ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మే 14— చైనాలో అయిదు వారాలు పర్యటించడానికి శ్రీ దానియల్ లతీఫ్ నాయకత్వాన అలిండియా ద్వారకానాథ్ కోట్నీస్ మెమొరియల్ కమిటి ప్రతినిధివర్గం సభ్యులు నల్లూరు మే 22వ తేదీన పీకింగ్ వెడుతున్నారు.

చైనా ఏవుర్స్ అసోసియేషన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని అయన ఈ పర్యటన జరుపుతున్నారు.

పీకింగ్‌కు 160 కిలోమీటర్ల దూరంలో వున్న వ్యవరియ ద్వారకానాథ్ కోట్నీస్ సమాధిపై ఈ ప్రతినిధివర్గం పుష్పగుచ్ఛం వుంచుతారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor:
Narla Venkateswara Rao

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్, నోటీసు

రిజిస్టర్డు ఆఫీసు: ఆంధ్ర బ్యాంక్ భవనం, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

కంపెనీ 50 వ వార్షిక సర్వసభ్య సమావేశం 1974 జూన్ నెలవు తేదీ బుధవారం ఉదయం 10-30 గంటలకు బ్యాంక్ రిజిస్టర్డు ఆఫీసు అయిన హైదరాబాదు, సుల్తాన్‌బజార్ లోని ఆంధ్ర బ్యాంక్ భవనంలో ఈ క్రింది వ్యవహారాల పరిశీలన నిమిత్తం జరుగుతుందని ఇందుమూర్వకంగా తెలియజేయబడుతున్నది:

1. డైరెక్టర్ నివేదిక సంవత్సరం 1973 డిసెంబరు 31 తో అంతమయిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆడిట్ నివేదిక లాభనష్టాల అకౌంటు ఆమోదం.
2 డివిడెండ్ ప్రకటన
3 రిటైరై అవుతున్న వారి స్థానంలో డైరెక్టర్లను నియమించడం.

1956 కంపెనీల చట్టంలోని సెక్షన్ 256 ప్రకారం, బ్యాంక్ యొక్క అర్హతగల అప్ అసోసియేషన్‌లోని 93.00 అర్హతగల క్రింద రాబోయేవని ఎదటలో ఈ క్రింది డైరెక్టరు రిటైరై అవుతున్నారు, తిరిగి నియామకానికి అర్హత నమోదుచేసి వారు తమ పునర్నియామకానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారు:

i. శ్రీ ఎస్. ఎ. ఎల్ నారాయణరావు
ii. శ్రీ వి. వి. కుటుంబరావు
iii. శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, ఎం. పి.
iv. శ్రీ ఎం. అంకిరెడ్డి, ఎం. పి.

4. కంపెనీ అకౌంట్ ఆడిటింగ్‌కు, సమావేశంనిర్ణయించే బ్రాంచి ఆఫీసుల ఆడిటింగ్‌కు ఆడిటర్ నియామకం. వారికి చెల్లించవలసిన ప్రతిఫలం నిర్ణయం.

స్పెషల్ బిజినెస్:

సాధారణ తీర్మానం:

5 (a) 1956 కంపెనీల చట్టంలోని 224 1) సెక్షన్ క్రింద కంపెనీ అకౌంటు ఆడిట్ చేయాలని తీర్మానించినకాక, భవిష్యత్తులో బ్రాంచ్‌లకాల బ్రాంచి ఆఫీసులతోసహా, ఏ ఏ బ్రాంచి ఆఫీసులను అప్పగించిన వ్యక్తులతో ఆడిట్ చేయాలో పరిశీలించి నిర్ణయించడం ఇదే సందర్భంగా. పైన పేర్కొన్న కలపిన ప్రకారంఅప్పగించిన వారిని నిర్ణయించిన బ్రాంచీలఆకౌంటు ఆడిట్ ఎప్పటికప్పుడు కంపెనీ ఆడిటరు సంప్రతించి, డైరెక్టర్ బోర్డు సమంజసం అనుకునే నిబంధనలు, ప్రతిఫలం మీద జరుపుచుంచే అధికారాన్ని డైరెక్టర్ బోర్డుకు దత్తం చేయడం.

(b) పైన పేర్కొన్న 5 (a)లో పేర్కొన్నవిధంగా ఆడిటర్లుగా వ్యవహరించే అర్హతగల వ్యక్తులు. కంపెనీ ఆడిటర్లు. ఆడిట్ చేసే బ్రాంచి ఆఫీసులకు కాక మిగతా బ్రాంచి ఆఫీసులకు ఆడిట్ నుంచి మినహాయింపు పొందడానికి దరఖాస్తు చేయడానికి వీలుగా మార్పులతో కాని, లేకుండా కాని ఈ క్రింద పేర్కొన్న వారాన తీర్మానాన్ని పరిశీలించి, అవసరం అనుకుంటే ఆమోదించుట:—

"1956 కంపెనీల చట్టం సెక్షన్ 228 నిబంధనల మేరకు ఆడిటర్లుగా వ్యవహరించడానికి అర్హులైన వ్యక్తులు. కంపెనీ ఆడిటర్లు ఆడిట్ చేసే బ్రాంచి ఆఫీసులు కాక, ప్రస్తుతం వున్నవంటి, డిసెంబరు 31, 1974తో అంతమయ్యే సంవత్సరంలో కొత్తగా ప్రారంభించబోయేటువంటి ఆఫీసులకు కంపెనీ నిబంధనలు (బ్రాంచి ఆడిట్ మినహాయింపు) 1961, క్రింద 1974 డిసెంబరు 31తో అంతమయ్యే సంవత్సరం అకౌంట్లను ఆడిట్ నుంచి మినహాయింపు పొందడానికి కేంద్ర ప్రభుత్వం నిబంధనలు ఆమోదించడానికి. ఒకవేళ అలాంటి మినహాయింపు అలాంటి బ్రాంచీలు పేటి యిన కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయు సమయంలో, ఆ బ్రాంచీలను కంపెనీ ఆడిటర్లుచే ఆడిట్ చేయించడానికి మినహాయింపు ఇవ్వని ఇంకేవైన బ్రాంచీలు వున్నప్పుడు కంపెనీ ఆడిటరును సంప్రదించి 1956 కంపెనీల చట్టంలోని 228 (1) సెక్షన్ క్రింద ఆడిటర్లుగా వ్యవహరించడానికి అర్హులైన వ్యక్తులను నియమించి ఆడిట్ చేయడానికి డైరెక్టర్ బోర్డుకు అధికారం దత్తంచేయడానికి; చివరగా పేర్కొన్న బ్రాంచీల అకౌంట్లు ఆడిట్ చేయించడానికి డైరెక్టర్ బోర్డు ఎప్పటికప్పుడు రూపొందించే నియమ నిబంధనలను ఆమోదించడానికి తీర్మానించుచున్నది."

6 చట్ట బద్ధమైన ఆడిటర్ టి. ఎ. & డి. ఎ. చెల్లింపును అనుమతించే ఈ క్రింది తీర్మానాన్ని ఆమోదించడానికి.

"1973 సంవత్సరానికి బ్యాంక్ ఆడిట్ నివేదిక ఆంధ్రప్రదేశ్ చట్టపరిధి బ్రాంచీలను నిందర్శించిన చట్టబద్ధమైన ఆడిటర్లకు కంపెనీ వారికి వర్తించే సమావేశంలో ఆమోదించినట్లుగా ఇవ్వకే కాక అందుకు బదులుగా ముగ్గురికి దినానికి క్రింద 50 రూపాయలు. మొత్తం తగిన రిజర్వ్ ప్రయాణం లేక సమాన ఖర్చులు వ్యయానికి చెల్లించుకు అనుమతిస్తూ తీర్మానించబడినది

ప్రత్యేక తీర్మానం: ఈ క్రింది తీర్మానాన్ని మార్పులతోకాని మార్పులు లేకుండాకాని ప్రత్యేక తీర్మానంగా పరిశీలించి, పరిశీలించి ఆమోదించుట:—

7. తీర్మానం; ఈ క్రింది పేర్కొన్న వివరంగా బ్యాంక్ నిబంధనలను మార్చడానికి తీర్మానించబడినది.

(ఎ) 4వ నిబంధనలో చివరన ఈడిగువ పేర్కొన్న దానిని చేర్చుట:

"ఆనరరీ సమావేశంలో కంపెనీ చట్టంతో తప్ప ఏ ఒక్క వ్యక్తికి లేక వ్యక్తులకు బాలాలను పరిచే ఇచ్చు లేక హక్కు ఇవ్వబడదు"

(బి) 7 వ నిబంధనలో ఈక్రిందిదాగాన్ని తొలగించుట:

"ఇదివరకే లేక అంతకు ముందు వ్యక్తులు బాలాలను కలిగివున్నప్పుడు వారిలో ఏ ఒక్కరు అయినా బాలాల బదిలీకి బ్యాంక్ గుర్తింపును కోరుతూ సమర్పించిన అభ్యర్థన ఇచ్చినప్పుడు డైరెక్టర్లు తమ ఇష్టం వచ్చిన రీతిగా సమావేశంలో ప్రొవైడ్ చేయవచ్చు. అలాంటి బదిలీ అందరూ కృషి చేసిన విధంగాను బదిలీలో చేరని వ్యక్తిని లేక వ్యక్తులుగాని, అన్ని విషయాలలో ఈ బదిలీకి కట్టుబడివున్నట్టుగాను పరిగణించి అమలు జరుగుతుంది."

(సి) 27 వ నిబంధనలో చివరన ఈ క్రింది కలపబడ్డాన్ని చేర్చుట:

"నిజ్ఞప్తికిముందుగా చెల్లించిన ధనానికి వడ్డీ చెల్లించి డివిడెండుకు హక్కుగాని, బాలాలలో భాగ స్వామ్యంగాని ఉన్నప్పుడు"

(డి) 30 వ నిబంధనలో ప్రత్యామ్నాయంగా ఈ క్రింది పేర్కొన్న దానిని పొందుపరచుట:

బదిలీ ఎత్తాలు వ్రాతపూర్వకంగా వుండాలి. బాలాల బదిలీకి రిజిస్ట్రేషన్ చట్టంలోని కంపెనీల చట్టం సెక్షన్ 108 లోని నిబంధనలకు. ఆ చట్టంలోని చట్టబద్ధమైన మార్పులకు సమ్మతంగావుండాలి.

(ఇ) 31వ నిబంధనలో కాత్ (ఎ)చివర ఈ క్రింది విషయాన్ని చేర్చుట

ఇంకను బదిలీ కోరినవారు తాముగానీ, ఎవరే వ్యక్తి లేక వ్యక్తులతో కలిసిగాని కంపెనీకి ఏ బాలాలో నయినా అప్పు పడివున్నట్లైన ప్రాతిపదికపై బదిలీ రిజిస్ట్రేషన్ తిరస్కరించవచ్చును.

హైదరాబాదు
ఎప్రిల్ 11, 1974

డైరెక్టర్ల బోర్డు తరపున
(కె. కె. నారాయణ్) చైర్మన్

గమనిక: సమావేశానికి హాజరు, ఓటు చేయు హక్కుగల సభ్యులు తనకు బదులుగా సమావేశానికి హాజరై ఓటు చేయడానికి ప్రతినిధిని నియమించుకోవచ్చును. ఈ ప్రతినిధి కంపెనీ సభ్యుడు కానక్కరలేదు.

1. బ్యాంక్ సభ్యుల రిజిస్టరు 1974 మే 29 నుంచి జూన్ ఏడు వరకు, రెండురోజులూ కలుపుకుని మూసివేయబడుతుంది

2 1973 సంవత్సరానికి డివిడెండ్ వారంటు అసలు వాటాదారులకు వారి రిజిస్టరు అయిన చిరునామాకు 1974 జూన్ 17న కాని, ఆ

జంటనగరాల అనుబంధం

ఆంధ్రజ్యోతి

విజయవాడ, మే 15, 1974 బుధవారం

ఆదిలాబాద్ జిల్లాలో హైబిడ్-4 పత్తిపంట

ఆదిలాబాద్ మే 14— ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, ఉట్నూర్, బోథ్, నిర్మల్, ఖర్మల్ సమితి ప్రాంతాలలో మొత్తం 5500 ఎకరాలలో హైబిడ్-4 పత్తి వేశారని రాలు బడి పంట్ల పైకదంగా వున్నదని ఆదిలాబాద్ వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ ఇటీవల ప్రకటించారు

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 20 వేల ఎకరాలలో పత్తి పండించాలన్నది వ్యవసాయ శాఖ లక్ష్యమని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతి పండించే రైతులకు స్వల్పకాలిక ఋణాలివ్వడానికి ఎకరానికి ఆరు రూపాయలు కేటాయించినట్లు ఆయన చెప్పారు. వ్యవసాయ విస్తరణ శాఖాధికారులమంచి వ్యవసాయదారులు దరఖాస్తు ఫారాలను పొందవచ్చునని ఆయన తెలియజేశారు

వేటి భారతదేశంలో యువకుల పాత్ర

18వ తేదీన కేంద్ర ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14— వేటి భారతదేశంలో యువకుల పాత్ర అన్న అంశంపై కేంద్ర రేడియో, సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా 18 వ తేదీన ఇక్కడ యువకుల సమావేశంలో ప్రసంగిస్తారు.

ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ కె. ఎం. ఖాన్ విన్న ఒక ప్రకటనచేస్తూ ఈ సభలో పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, రక్షణ శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు, సమాచార శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ కూడా ప్రసంగిస్తారని తెలిపారు.

జెల్లచెరువు గ్రామంలో ఆరు బావులు

ఖమ్మం, మే 14— తిరుమలాయిపాలెం సమితిలోని జెల్లచెరువు గ్రామంలో కొత్తగా ఆరు బోరు వెల్స్‌కు జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. వార్ధపారతి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ ఈ గ్రామంలో త్వరలో 2.16 లక్షల రూపాయలు ఖర్చుతో రక్షిత నీటి సరఫరా పథకాన్ని అమలుజరపగలమని చెప్పారు.

ట్యూబ్‌వెల్ గంటకు అయిదు వేల గ్యాలన్ల నీటిని సరఫరాచేయగలదని ఆయన చెప్పారు.

కాసనసభ్యుడు శ్రీ కె. కాంతయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

అజంజాహి మిల్స్ కార్మికుల ఒప్పందం

హైదరాబాద్, మే 14— వరంగల్లు అజంజాహి మిల్లు యాజమాన్యం, కార్మికుల సంఘం మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం మిల్లు కార్మికులకు గత జనవరి నుంచి కాల్కాలిక సహాయంగా 15 రూపాయల చొప్పున చెల్లించడానికి సంస్థ యాజమాన్యం అంగీకరించింది.

వచ్చే జనవరి నెలలో ఈ విషయం గురించి పునఃసమీక్షించడానికి ఉభయులు సమ్మతించారు. ప్రతి కార్మికుడికి కాల్కాలిక సహాయంక్రింద ఇది వరకు మూడు రూపాయలు మంజూరుచేయడం జరిగింది. అదనంగా 12 రూపాయలు తీసుకొనడానికి కార్మికుల సంఘం ఒప్పుకొన్నట్లు యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. సుందరరాజు నాయుడు తెలిపారు.

ఫ్రాంక్ మొరెస్ మృతికి హైదరాబాద్ పత్రికల ఎడిటర్ల సంతాపం

హైదరాబాదు, మే 14— ప్రముఖ జర్నలిస్టు ఫ్రాంక్ మొరెస్ మృతికి గాఢసంతాపం ప్రకటిస్తూ హైదరాబాదు వార్తా పత్రికల సంపాదకుల సంఘం విన్న ఇక్కడ జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించింది

స్థానిక మిలాప్ పత్రిక కార్యాలయంలో నేడు జరిగిన హైదరాబాదు దినపత్రికల సంఘ కార్యవర్గం సమావేశానికి దక్కన్ క్రానికల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్ అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీయుతులు యువీర్ ("మిలాప్") ఎస్. నికాఉద్దీన్ (రెహనుమా దక్కన్) భాస్కర్ (మిలాప్ మేనేజరు) కేశవరావు (డెయిలీన్యూస్) శాకూరు హరిప్రసాద్ (ఇండియన్ హెరాల్డ్) మొయిన్ పరూకీ (అంగారే) పాల్గొన్నారు.

సమావేశ సభ్యులు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాజీ సంపాదకులు ఫ్రాంక్ మొరెస్ జర్నలిజంకు చేసిన సేవలను ప్రస్తావించి ఆయన సేవానిరతికి జోహార్లు అర్పించారు. తరువాత వారు ఫ్రాంక్ మొరెస్ మృతికి గాఢ సంతాపం ప్రకటిస్తూ తీర్మానంచేశారు.

రాష్ట్ర ప్రభుత్వ అన్వరీ ప్రైవేట్ మెంటు బడ్జెట్‌లోని కేటాయింపు మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరడానికి సమావేశంలో నిశ్చయించారు

శ్రీ వీరేశలింగం 125 వ జయంత్యుత్సవాలు

కరీంనగర్, మే 14— కందుకూరి వీరేశలింగం 125 వ జయంత్యుత్సవాల ఆర్గనైజింగ్ కమిటి ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. వెంకటరామయ్య అధ్యక్షతన సమావేశమై జిల్లాలోని అన్ని బ్లాక్, తాలూకా ప్రధాన కార్యాలయాలలోను, జిల్లాలోని ప్రధాన పట్టణాలలోను నిర్వహించాలని నిర్ణయించారు.

కరీంనగర్ పట్టణంలో 19 వ తేదీన మున్సిపల్ టౌన్ హాలులో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

హుజూర్‌నగర్‌లో బ్లాక్‌మార్కెట్‌దార్లకు పోలీసుల మద్దతు

కేంద్ర హోం మంత్రికి యం.పి. ఫిర్యాదు

హైదరాబాదు మే 14— నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో బ్లాక్‌మార్కెట్‌దార్లకు మద్దతుగా పోలీసు అధికారులు ప్రజలపై ముఖ్యంగా రైతులపై అమానుషంగా ప్రవర్తిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెస్తూ నల్గొండ పార్లమెంటు సభ్యుడు శ్రీ భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి హోం మంత్రికి నేడు ఒక లేఖ వ్రాశారు

గత ఫిబ్రవరి నెలలో సమితి అధికారులు ఎరువులను లారీలో దొంగరవాణా జరుపుతుండగా కొందరు రైతులు పనిగట్టి విరోధంతో స్థానిక పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు తన సిబ్బందితో వచ్చి హోటళ్ళలోను, దుకాణాలలోను దాగివున్న వారిని హింసించిన్నట్టు ఆయన తెలిపారు.

ఫిబ్రవరి 15వ తేదీన జరిగిన ఈ సంఘటనపై హోంశాఖ ఇంతవరకు చర్యతీసుకోనందుకు శ్రీ నరసింహారెడ్డి విచారం తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా స్థాయి పరిశ్రమల కమిటీ

ఆదిలాబాద్, మే 14. ఆదిలాబాద్ జిల్లా పరిశ్రమల సంఘం ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. కె. ఆర్. గౌనేలా అధ్యక్షతన సమావేశమైనది.

మున్సిపాలిటీ లైసెన్సు లారీలయజమానికి సంబంధించి మున్సిపాలిటీ పద్ధతి పరిశీలనలో గల దరఖాస్తులను ఈ కమిటీ సమీక్షించింది. ఇంకా అవరోధాలను గురించి కూడా ఈ కమిటీ సమీక్షించింది. ప్రతి నెల 22 వ తేదీన సమావేశంకావాలని కూడా ఈ కమిటీ నిర్ణయించింది

రైల్వే సమ్మెదార్లపై రక్షణదళం వత్తిడి

కార్మిక సంఘాల నాయకుని ఆరోపణ

హైదరాబాద్, మే 14— రైళ్ళ రాకపోకలు, రైల్వే సిబ్బంది హోటళ్లపై అధికారులుచేస్తున్న ప్రకటనలు రేడియో వార్తా ప్రకటనల ద్వారా జరుగుతున్న ప్రచారాలు, ప్రజల భావ్యత అనుకూలాలను భిన్నంగా వుండటంవల్ల రైల్వే సమ్మె జయప్రదమని చెప్పడానికి తార్కాణమని దక్షిణ మధ్య రైల్వే కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ నేడొక ప్రకటన చేశారు.

సమ్మె చేస్తున్న సిబ్బంది కాలనీలకు రైల్వే రక్షణదళం వెళ్ళి వత్తిడి తెస్తే ధోరణిలో వ్యవహరిస్తున్నట్టు ఆయన ఆరోపించారు.

తెలంగాణా నాల్గవ తరగతి విద్యుత్ ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, మే 14— రాష్ట్ర విద్యుత్ మండలిలోని తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఒకటి నూతనంగా శ్రీ పి. శంకర్ అధ్యక్షతన ఏర్పడింది.

అసోసియేట్ ప్రెసిడెంటుగా శ్రీ వీరయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ బి. రామచందర్, మహ్మద్ మహబూబ్ అలీ, ఎ. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. ఎ. కుమార్ ఎన్నికయ్యారు.

విద్యుత్ మండలిలోని తెలంగాణా ఎన్. జి. ఓలు

హైదరాబాద్, మే 14— విద్యుత్ మండలిలోని తెలంగాణా ఎన్. జి. ఓల సంఘం అధ్యక్షుడుగా శ్రీ పి. ఎస్. జేమ్స్ ఎన్నికైనారు. అసోసియేట్ అధ్యక్షుడుగా శ్రీ అకుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. ఎం. ఎల్. ఎన్. దారి, ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. రామచంద్రరావు, కార్యదర్శిగా శ్రీ అశోక్ సింగ్ ఎన్నికైనారు.

విజయవంతమైన 7వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు . 2-30, 6-15 & 9-30.

శాంతి (ఎయిర్ కూల్డ్) (హైదరాబాద్) | రాజేశ్వర్ (సికింద్రాబాద్) | సుందర్ (ఖమ్మం)

నేడే చూడండి నేడే చూడండి

నూతననటీనటులతో నిర్మించిన అత్యుత్తమ రంగులచిత్రం, నాయికగా నూతననటి 'ప్రభ' పరిచయం



(A) పెద్దలకు మాత్రమే

దీపక్ (హైద్రాబాద్) | పామ్ (ఎయిర్ కండిషన్డ్)-(హైద్రాబాద్) | చిత్రాణి (సికింద్రాబాద్)

రోజూ 3 ఆటలు : 3-15, 6-30 & 9-30

రామా (వరంగల్) | అలంకార్ (హనుమకొండ) | వెంకటలక్ష్మి (ఖమ్మం) | తదుపరి మార్పు : రమేష్ (నిజామాబాద్)

—మాధవీ మూవీస్ రిలీజ్

'చలం సత్యాన్వేషి'

హైదరాబాద్ సభలో శ్రీ ధర్మారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14 — వెన్నెలలోను సూర్యకిరణాలలోను ఈశ్వరుని దర్శించగల "చలం"నాటినుంచి నేటివరకు ఈశ్వరవాది అయితే తన జీవితంలో కలిగిన ఒడుదుడుకులవల్ల ఈశ్వరుని అస్తిత్వాన్ని ప్రశ్నించాడని నేటి బుక్కర్ బ్రదర్స్ ఏర్పాటు చేసిన "చలం ఆత్మకథ" పుస్తకాన్ని సమీక్షిస్తూ శ్రీ పి. ధర్మారావు అన్నారు.

పెళ్ళిచేసుకోరాదు, పిల్లలను కనరాదు, పిల్లలను కన్నవాళ్ళను కొట్టరాదు అని ప్రతిజ్ఞ చేసిన చలం మొదటి రెండింటిని మరచి మూడవదాని మాత్రం తు చ. అనులు జరిపారు.

స్త్రీకి స్వేచ్ఛకావాలని చిత్తశుద్ధితో నమ్మిన రచయిత ఈ పట్టుదలతో నే భార్యకు చదువు వదినగారికి వైద్యవిద్య చెప్పించాడు. స్త్రీ పురుషులకి బానిస కారాదని ఇద్దరి మనసులు సహనంగా వికసించాలని ఆయన ఎరిగి ఉన్నాడు.

వివాహానికి లాంఛనం ప్రేమేకాని కామం, మోహం కారాదని ఆయన నొక్కి చెప్పారు. భార్యాభర్తలు ఏ ఒక్కరు కోరిన విడాకులు వెంటనే ఇవ్వాలని, దొంగతనంగా స్త్రీ పురుషులు సంబంధాన్ని కలిగి ఉండకూడదు అని ఆయన నమ్మకం శృంగారాన్ని మలినంగా చూడరాదని వ్యక్తి ప్రేమను ప్రోత్సహిస్తూ ఆయన రచనలు చేయడంవల్ల ఆయనను అనాదు సంఘం వింతగా చూసిందన్నారు. ఈశ్వరప్రేమ, స్త్రీ ప్రేమ, ఐక్యంగా కావాలని ఆయన కోరారు. యోగి వేమన వలె ఆనాటి సాంఘిక పరిస్థితులను విమర్శిస్తూ సూటిగా, మాటుగా ఆయన వ్రాశారని. అంతస్తులు, ఆస్తులులేని జీవితాన్ని ఆయన గడిపారని సత్యాన్వేషణే ఆయనచేసిన పరమావధి అని తెలుగుసాహిత్యం పున్నాళ్ళు చలం పిలవగలరని చెప్పారు.

ఈ సమావేశానికి డాక్టర్ బి. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. తొలుత శ్రీ పి. వెంకటరత్నం పలికులకు స్వాగతం చెప్పారు శ్రీ బి. వర్దనరెడ్డి వందన సమర్పణ చేశారు.

నల్గొండ జిల్లా లఘు పరిశ్రమల సంఘం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ మే 14 — నల్గొండ జిల్లా లఘుపరిశ్రమల సంఘం జిల్లా కలెక్టరు శ్రీ ఏ. ఏ విలియమ్స్ అధ్యక్షతన 10 వ తేదీన ఇక్కడ సమావేశమైనది

పెద్దఎత్తున జిల్లాను పారిశ్రామికీకరణ చేయడానికి ఈ కమిటీని ఏర్పాటుచేసినట్టు కలెక్టర్ చెప్పారు దేవరకొండలో అయిదం పరిశ్రమను నెలకొల్పడానికి ఒకరికి లైసెన్సు మంజూరుచేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు

ఈ సమావేశానికి ఈ కిందివారు హాజరైనారు.

పరిశ్రమల డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. శ్రీనివాసరెడ్డి మెంబర్-సెక్రటరీ) డివిజనల్ ఇంజనీర్స్ (ఎలెక్ట్రికల్) శ్రీ కె. వి. రావు, శ్రీ శేషాచలపతిరావు నల్గొండ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రా. మోహనరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భూమిరెడ్డి.

కొట్టాయం, మే 14 — తనకు పక్షవాతం కాగలదని అనుకొన్న మ్యాన్‌ప్రీత్ రానందున దాదాపు నాలుగు లక్షల ప్రజల పర్యావరణంగల "మళయాళం మనోరమ" వార పత్రిక రెండు జిల్లాల వరకు తన ప్రచురణను నిలుపివేయడం చేసింది మే 26, జూన్ ఒకటవ తేదీ సంచికలు వెలువబడవని ఈ పత్రిక మేనేజ్‌మెంట్ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది.

మూతపడిన టీ ఎస్టేట్ల స్వాధీనానికి బిల్లు

ప్రభుత్వం ప్రతిపాదించగలదని రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 14 — నష్టం చేయకుండా నిడు పడివేసిన తోటలను, తన్నగా నడిపేయని తేయాకు తోటలను స్వాధీనం చేసికొనడానికి ప్రభుత్వం బిల్లు ప్రతిపాదించగలదని వాణిజ్యశాఖ మంత్రి ప్రొఫెసర్ భట్టాచార్యా నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

ఒక మోస్తరు తోటల ఆర్థిక పరిస్థితిని పరిశీలించాలని కూడా ప్రభుత్వం నిశ్చయించినట్టు ఆయన తెలియజేశారు

మూతపడిన ఎస్టేట్లను స్వాధీనంచేసికొని నిర్వహించడానికి వ్యాపార సంస్థల పెట్టుబడులు, వాటి నిపుణులను ప్రభుత్వం ఉపయోగించగలదని శ్రీ భట్టాచార్యా పేర్కొన్నారు

ప్రభుత్వం ఈ రంగంపై అపారమైన పెట్టుబడులు పెట్టడానికిగాని, నిరర్థకంగా వ్యయంకాగల కార్పొరేషన్లను నెలకొల్పడానికిగాని సిద్ధంగాలేదని అన్నారు

తమిళనాడు మునిసిపల్ ఎన్నికలు

రెండు కాంగ్రెసు పార్టీల మధ్య పొత్తు సమస్య

మద్రాసు మే 14 — తమిళనాడులో మునిసిపల్ ఎన్నికలలో సంస్థా కాంగ్రెసుతో కాంగ్రెసు పొత్తుగురించి రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో సంప్రతించిన తరువాత నిర్ణయించవలసిన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ సమస్యను గురించి రాష్ట్ర కాంగ్రెసు నాయకులు తనతో ప్రస్తావించలేదని అన్నారు. తమిళనాడులో మునిసిపల్ ఎన్నికలు వచ్చే జూలైలో జరుగుతాయి.

రాష్ట్ర స్థాయిలో రెండు కాంగ్రెసుపార్టీల విలీనం గురించి ప్రశ్నించగా, విలీన ప్రశ్న ఎక్కడ తలెత్తింది అని అన్నారు. శ్రీ శర్మ ఢిల్లీ వెళ్ళారు.

శ్రీ ఫెర్నాండెజ్ డిటెన్షన్: పిటిషన్ విచారణ

తిరిగి వాయిదా

న్యూఢిల్లీ, మే 14 — రైల్వే కార్మికోద్యమం జాతీయ సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌ను ఆ తరంగిక భద్రతా చట్టంకింద అరెస్టు చేయడాన్ని సవాలుచేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై విచారణను మరొక వారంవరకు-మే 20 వ తేదీవరకు వాయిదా వేస్తూ నిన్న ఢిల్లీ హైకోర్టు తీర్పు చేసింది.

శ్రీ ఫెర్నాండెజ్ సతీమణి శ్రీమతి లైలాకబీర్ ఫెర్నాండెజ్ తరపు న్యాయవాది అభ్యర్థనపై కోర్టు ఈ నిర్ణయం తీసికొన్నది

తనను డిటెన్షన్‌లో వుంచడానికి చెప్పిన కారణాలపై ప్రస్తుతం తిహార్ సెంట్రల్ జైలులోవున్న శ్రీ ఫెర్నాండెజ్ నుంచి ఇంకా సమాధానం రాకపోయినందున విచారణను వాయిదా వేయాలని శ్రీమతి ఫెర్నాండెజ్ న్యాయవాది కోర్టును అభ్యర్థించారు.

శ్రీ శర్మ వ్యాఖ్యపై సోషలిస్టు పార్టీ నాయకుని విమర్శ

తిరువేంద్రం మే 14 — కేరళ మంత్రివర్గం మైనారిటీగా వున్నప్పుడు కొనసాగగలదని కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యను సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కె. చంద్రశేఖర్ నిన్న తీవ్రంగా ఖండించారు.

25 న రాష్ట్ర గీత కార్మికుల సంఘ సమావేశం

హైదరాబాద్, మే 14 — రాష్ట్ర గీత పరిశ్రమల ఉద్యోగుల సంఘ సర్వసభ్యసమావేశం ఈ నెల 25 వ తేదీన విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం తాలూకా గొలుగొండ గ్రామంలో శ్రీ బి. లింగయ్య అధ్యక్షతన జరుగుతుంది.

సమావేశంలో కొత్త కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని సంస్థ కార్యదర్శి శ్రీ కె. రాజాగౌడ్ ఒక ప్రకటన చేశారు

ఒక టూరిస్టుబస్సులో మరి 64 మందితో కలిసి మద్రాసునుంచి కరైకాల్ వచ్చిన పెరంబూరుకు చెందిన పెడుమాళ్ కుమారుడు అరుణాచలం అనే ఒక యువకుడు మే 12 వ తేదీన సరంకళంలో స్నానం చేస్తూ నీట మునిగిపోయి దుర్మరణం చెందాడు.

ఆదిలాబాద్‌లో పంచాయతీల పన్నుల వసూళ్ళు

ఆదిలాబాద్, మే 14 — 1973-74 లో ఆదిలాబాద్ జిల్లాలోని 537 గ్రామ పంచాయతీలలోను 280 పంచాయతీలు నూటికి నూరు శాతం పన్నులు వసూలుచేశాయి.

ఆదిలాబాద్ సమితిలో 61 పంచాయతీలు, ఉట్నూరు సమితిలో 24 పంచాయతీలు బాసరలో 17, ఏర్పూర్‌లో 36, దిన్నూరులో 40 మెదోరాలో 41 భైంసాలో ఆరు, ఎర్రెట్టిపటిలో 20, నిర్మల్‌లో 35 పంచాయతీలు నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలుచేశాయి.

విజయవంతమైన 12 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు : 2-30, 6-15 & 10-00

శ్రీ భాస్కర చిత్ర వారి

మనుషుల్లో దేవుడు

దర్శకత్వం ఎ. పుండరీకాక్షయ్య దర్శకత్వం బి.వి. ప్రసాద్

మదర్సన్ (ఎయిర్‌కండిషన్డ్) (హైద్రాబాద్) — కాకతీయ (వరంగల్) — నటరాజ్ (మహబూబ్‌నగర్)

సెలెక్ట్ — (బొలారం) — అన్నపూర్ణ రిలీజ్

విజయవంతమైన 10 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు



సంగం (ఎయిర్‌కండిషన్డ్) - హైద్రాబాద్
2-30, 6-15 & 9-30.

అంజలి (సికింద్రాబాద్) 2-15, 6-00 & 9-30.

సరోజ్ (వరంగల్) — రాఘవ (ఖమ్మం) — విజయ (నిజామాబాద్) — తిరందాజ్ (కరీంనగర్)

అడ్వాన్సు బుకింగ్ : "సంగం", "అంజలి"లో రోజూ ఉదయం 11-00 గంటనుండి మ॥ 1.00 గంటవరకు మరల సా॥ 4.00 గంటనుండి 6.00 గంటవరకు పై తరగతులకు కలదు

విజయవంతమైన 27 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు : 2-30, 6-15 & 9-30

వెంకటేశ (ఎయిర్‌కండిషన్డ్) హైద్రాబాద్ ; రాజరాజేశ్వరి (వరంగల్)